# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 12, మార్చి 2025 | 16 పేజీలు


## జిల్లాలో ఎక్కడా త్రాగు నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు



16లో.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

# విమానాశ్రయం ద్వారా రామగుండంలో వ్యాపార, పరిశ్రమల అభివృద్ధికి ప్రోత్సాహం

### రామగుండంలో విమానాశ్రయం స్థాపనపై కేంద్ర మంత్రితో కీలక చర్చ



**గోదావరిఖని, ప్రభాతవార్త :** పరిశ్రమల హబ్‌గా ఎదుగుతున్న రామగుండంలో విమానాశ్రయం ద్వారా వ్యాపార, పరిశ్రమల వృద్ధికి ప్రోత్సాహం లభిస్తుందని కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజారపు రాంమోహన్ నాయుడుకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వివరించారు. కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడును న్యూఢిల్లీలో వారు కలిసి రామగుండం విమానాశ్రయం ప్రతిపాదనను ప్రస్తావించారు. స్థానిక ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి, పెట్టుబడులు ఆకర్షించడానికి విమానాశ్రయం కీలకం, రామగుండంలో తాజా అధ్యయనం చేపట్టాలని కోరారు. తద్వారా సాధ్యాసాధ్యాలపై స్పష్టత వస్తుందని వివరించారు.

దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని, విమానాశ్రయం స్థాపనకు సాధ్యాసాధ్యాలపై త్వరలో అధ్యయనం ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. దీంతో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ బృందాన్ని పంపించి సమగ్ర పరిశీలన చేయనున్నట్లు వారు వెల్లడిరచారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ రామగుండంలో విమానాశ్రయం సాధ్యమయ్యేలా అన్ని కార్యాచరణలు చేపడతామని హామీ ఇచ్చారు. రాష్ట్ర స్థాయిలో అవసరమైన మద్దతును ప్రభుత్వం నుంచి అందించేందుకు మంత్రి వెంకటరెడ్డి కూడా ధృఢ సంకల్పంతో ఉన్నారని తెలిపారు.

### పేరుకే రైతు ప్రభుత్వాలు..

# రైతుల గోసలు మాత్రం తీర్చరు



16లో..

**పసుపు పంటకు రూ.15 వేలు మద్దతు ధర కోసం కదం తొక్కిన రైతులు**

**జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో జిల్లా రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో రైతుల ధర్నా**

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:**

కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు ఎన్నికల వేళ రైతు సంక్షేమానికి కృషి చేస్తామని ప్రగల్భాలు పలికి,తీరా గద్దెనెక్కిన తర్వాత రైతు గోసలు మాత్రం తీర్చరని జగిత్యాల జిల్లా రైతు ఐక్యవేదిక నాయకులు అన్నారు.జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో జిల్లా రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం రైతులు పసుపు పంటకు రూ.15 వేలు, తదితర డిమాండ్లతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ..ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలలో ప్రధాన పంట పచ్చ బంగారం లా బావించే పసుపు ధర రోజురోజుకి దిగజారుతూ ,పండించే రైతులకు పెట్టుబడులు రానటువంటి పరిస్థితుల్లో ఎన్నో ఏండ్లుగా పసుపు బోర్డ్, మద్దతు ధర కోసం పోరాటం చేస్తున్న రైతులు పసుపు బోర్డ్ సాధించుకున్నా, బహిరంగ మార్కెట్‌లో దిగజారుతున్న పసుపు..



- దివంగత నేత వైఎస్ఆర్ కల నెరవేరేనా..
- ఆది దశలోనే నిర్మాణ పనులు
- పూర్తి కాని డీ1, డీ2 మైసమ్మ చెరువు ఉప కాలువల నిర్మాణం
- నిర్మించిన కాలువలను పూడ్చేసిన కొందరు రైతులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

### కాలువల నిర్మాణం పూర్తయ్యేనా..

# గ్రామాలకు సాగునీరు అందేనా!



**కొడిమ్యాల, ప్రభాతవార్త:** దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా నాయకుడు రాజీవ్ పల్లెబాట కార్యక్రమంలో భాగంగా ఆనాడు కొడిమ్యాల మండలానికి విచ్చేసి మండలంలోని సమస్యలు ముఖ్యంగా త్రాగు, సాగునీరు సమస్య ఉన్నదని తెలుసుకున్న ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఎడారిగా ఉన్న చొప్పదండి నియోజకవర్గంలోని రామడుగు, గంగాధర, కొడిమ్యాల, మల్యాల, బోయిన్ పల్లి మండలాలలోని గ్రామాలు సాగునీరు అందక పంటలు పండించలేక ఉన్న స్థితిని గమనించి నియోజకవర్గంలోని గ్రామాలను మండలాలను నియోజకవర్గాన్ని సాగు, త్రాగు నీరు అందించి సస్య శ్యామలం చేయాలనే సంకల్పంతో గోదావరి నది పైన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మించారు. ఈ ప్రాజెక్టు నుండి ఎత్తిపోతల పథకం ద్వారా నంది మేడారం, గంగాధర మండలంలోని నారాయణపూర్ చెరువులోకి నీటి పంపిణీ, నారాయణపూర్ చెరువు నుండి..

2లో..

# కాలువల నిర్మాణం పూర్తయ్యేనా.. గ్రామాలకు సాగునీరు అందేనా..!

మొదటి పేజి తరువాయి..

కొడిమ్యాల మండలంలోని కొండాపూర్ మైసమ్మ చెరువులోనికి నీరందించి మైసమ్మ చెరువు నుండి కోనాపూర్ పోతారం చెరువు లోనికి నీటిని పంపడానికి ప్రణాళిక సిద్ధం చేపించి చెరువులను పునరుద్ధరించి పనులు పూర్తిచేసి చెరువులను నీటితో నింపి మండలాలలోని పరిసర ప్రాంత గ్రామాలకు మండలాలకు నీరు అందించి పంటలు పండేలా రైతన్న ఆకాంక్ష నెరవేర్చినారు. ఇలా కొడిమ్యాల మండల కేంద్రంలోని మైసమ్మ చెరువులో నీటిని నింపి ఒకవైపు కాలువ ద్వారా మండలంలోని కొండాపూర్, రామకిష్టాపూర్, నల్లగొండ, చెప్యాల, వేములవాడ మండలంలోని ఫాజుల్ నగర్, వేములవాడ చెరువు లోనికి అక్కడి నుండి చందుర్తి మండలంలోని చందుర్తి మల్యాల వరకు చెరువులలో నీటిని నింపడంతో ఆయా గ్రామాల మండల ప్రజలు పంటలు పండిస్తున్నారు. మరొకవైపు పంప్ హౌస్ నుండి నీటిని పోతారం చెరువుకు ఎత్తిపోస్తూ అక్కడనుండి సూరంపేట గ్రామంలోని శ్యామల చెరువులోనికి నీటిని పంపడంతో ఆ పల్లెల ప్రజల పంటలకు సాగు తాగు నీరందుతుంది. ఇదిలా ఉంటే మరొకవైపు గల కాలువల ద్వారా మిగతా గ్రామాలకు నీరు అందించడానికి ప్రణాళిక సిద్ధం చేసి రైతులకు నష్టపరిహారం అందజేసి నిర్మాణం చేపట్టి నిర్మాణం మధ్యలో నిలిపివేశారు. మండలంలోని మైసమ్మ చెరువు ఉపకాలువలైన డీ1, డీ2 కాలువల ద్వారా మండలంలోని ఇతర గ్రామాలకు నీరు అందించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు కాలువల నిర్మాణం కొడిమ్యాల మైసమ్మ చెరువు నుండి మండలంలోని కుంటలను, చింతలపల్లి, హిమ్మత్ రావు పేట, శనివారంపేట, డబ్బు తిమ్మాయిపల్లి, రాంసాగర్ గ్రామాలలోని చెరువులు, కుంటలను నింపాలని ప్రణాళిక చేపట్టి సంబంధిత భూ నిర్వాసితులకు నష్టపరహారం అందించి నిర్మాణం చేపిస్తే



గ్రామాలకు నీరు అంది పంటలు పండుతాయని గ్రామ ప్రజల కల నెరవేరుతుందని ఆనాటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, మండల నాయకుల ఆలోచన. ఇట్టి కాలువల నిర్మాణం ప్రారంభ దశలోని నిలిచిపోవడంతో పరిసర గ్రామాలకు సాగునీరు అందక పంటలు పండించలేకపోతున్నారు. ఇలా గ్రామాలలోని వ్యవసాయ భూములు బీడు భూములుగా ఉండిపోతున్నాయి. మరో వైపు యాసంగి పంటలకు నీరందక పంటలు ఎండుతున్న పరిస్థితి నెలకొంది. మండలంలోని పోతారం చెరువు విషయానికి వస్తే చెరువు ప్రణాళిక ప్రకారం మత్తడి పెంచాలి కాని మత్తడి ఎత్తు పెంచకుండా మధ్యలోనే పనులు నిలిపివేశారు. ఇట్టి విషయమై గత పది సంవత్సరాలు పాలించిన రాష్ట్ర ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మంత్రులకు విన్నవించిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని గ్రామాల ప్రజల ఆరోపణ. బిఆర్ఎస్ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన సమయంలో ఆనాటి మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఇతర మంత్రులు మండలంలోని హిమ్మత్రావుపేట గ్రామానికి అభివృద్ధి పనుల నిమిత్తం విచ్చేసిన సమయంలో ఇట్టి గ్రామాల ప్రజలు మంత్రులకు నిరసన సెగ తెలుపగా మంత్రులు కాలువల నిర్మాణం పూర్తి చేస్తామని మాట ఇచ్చి మరిచారని గ్రామాల ప్రజలు నాయకుల ఆరోపణ. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే, సంబందిత మంత్రుల చొరవతో ఇట్టి కాలువలను నిర్మాణంను పూర్తిచేసి గ్రామాలకు నీరు అందిస్తుందా.. గ్రామాల ప్రజల కల నెరవేరుస్తుందా.. వైయస్సా ర్ కల నెరవేరుతుందా.. గ్రామాలకు సాగునీరు అందుతుందా.. అన్న సంభాషణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అధికార పార్టీ ప్రభుత్వం కూడా పనులు పూర్తి చేయనట్లయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇట్టి పనుల ప్రభావం చూపుతుందని కొందరు నాయకుల ఆరోపణ విశ్లేషకుల ఆలోచన.





# జాబ్ చేసే ధోరణి నుంచి జాబ్‌లు సృష్టించాలనే లక్ష్యాలు నిర్దేశించుకోవాలి





## జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

విద్యార్థులు జాబ్ చేసే ధోరణి నుంచి జాబ్‌లు సృష్టించాలనే లక్ష్యాలు నిర్దేశించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్యార్థులకు నిర్వహించిన ఐడియేషన్ బూట్ క్యాంపు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కలెక్టర్ తెలిపారు. యువత ఆలోచనలు కార్య రూపం దాల్చేందుకు వీ హబ్ సహకారం అందిస్తుందని అన్నారు. చిన్నతనం నుంచి మనం పెరిగిన వాతావరణం ఒక మంచి జాబ్ దొరికితే లైఫ్ సెటిల్ అవుతుంది అని ఆలోచన మనకు ప్రేరేపిస్తుందని, వీ హబ్ ద్వారా యువతకు మరో వైపు గల అవకాశాలు, యువత ఆశయాలకు తోడ్పాటు అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. చుట్టూ ఉన్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడంలో వినూత్న ఆలోచనలు చేసి యువత పెద్ద పెద్ద కంపెనీలను స్థాపించిందని తెలిపారు. స్విగ్గి, ఓయో, రాపిడో, ఓలా వంటి వివిధ కంపెనీలు చిన్న చిన్న ఆలోచనలతో ప్రారంభమయ్యాయని అన్నారు. యువత తనకు పరిమితులు విధించుకోవద్దని, మనం ఆలోచిస్తే సమాజంలో అనేక అవకాశాలు వస్తాయని అన్నారు. చిన్న చిన్న ఆలోచనలతో వచ్చే యువతకు వీ హబ్ ద్వారా వివిధ సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. మన చుట్టూ ఉన్న ఏదైనా సమస్య పరిష్కారానికి యువత ఐడియా తో వస్తే దాన్ని కాదే రూపం దాల్చేందుకు అవసరమైన ఫైనాన్స్ సపోర్ట్, మార్కెటింగ్, ప్రోడక్ట్ తయారీ వంటి వివిధ దశల్లో తోడ్పాటు అందించేందుకు వీ హబ్ పని చేస్తుందని అన్నారు. యువత ఆలోచనకు సపోర్ట్ చేసేలా వీ హబ్ లో ఎకో సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహా మాట్లాడుతూ, 2018 లో వీ హబ్ ను గ్లోబల్ ఎకనామిక్ సమ్మేలో భాగంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సోషల్ ఇంపాక్ట్ లో భాగంగా మహిళలకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు శిక్షణ అందిస్తామని తెలిపారు. 17 నుంచి 23 వయసు మధ్యలో గల మహిళ విద్యార్థులకు శిక్షణ అందిస్తామని అన్నారు. వీ హబ్ ద్వారా మహిళా ఎంటర్ ప్రెన్యూర్‌లను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. సొంత ఐడియా ఉన్న మహిళలకు సోంత వ్యాపార ఏర్పాటుకు అవసరమైన సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీహబ్ సంచాలకులు జహీద్ అక్తర్ షేక్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, స్టూడెంట్ ప్రోగ్రామ్ లీడ్ ఖైజె, ప్రాజెక్టు కోఆర్డినేటర్ సాయిరాం, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మురళి, గోదావరిఖని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఉష, విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే, కుంగ్ ఫూ పోటీలలో ప్రతిభ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జాతీయ స్థాయి కుంగ్ ఫూ, కరాటే పోటీలు 2005లో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన కనబరిచారని వీరికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జాతీయ స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన పెద్దపల్లి జిల్లా విద్యార్థినులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మార్చ్ 9న పెద్దపల్లి జిల్లాలోని ఎంబీ గార్డెన్స్ లో జరిగిన జాతీయస్థాయి ఓపెన్ కుంగ్ ఫూ !!!!డ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలలో పెద్దపల్లి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు. జాతీయ స్థాయి ఓపెన్ ఛాంపియన్షిప్ 2025 పోటీలలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. వివిధ కేటగిరీలలో 4 బంగారు పతకాలు, 2 వెండి పతకాలు సాధించారని అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని వెన్నంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు మూడు బంగారు పథకాలు, కూనారం పాఠశాల విద్యార్థులకు ఒక బంగారు పతకం, మంగపేట పాఠశాల విద్యార్థులకు రెండు వెండి పథకాలు వచ్చాయని తెలిపారు. జాతీయ స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు. విద్యార్థినులకు కరాటే, కుంగ్ ఫూ, పై శిక్షణ అందించిన మాస్టర్లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే కుంగ్ ఫు మాస్టర్, విద్యార్థినులు పాల్గొన్నారు

# . గ్రామాలను పరిశీలించిన డిపిఓ

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి, కాచాపూర్ గ్రామాలను మంగళవారం రోజున జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య ప్రత్యేక పారిశుధ్యం కార్యక్రమంలో బాగంగా సందర్శించడం జరిగింది. పంచాయతీ కార్యదర్శులకు, సిబ్బంది కి సేగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ, వాటర్ సప్లై లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండాలని తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు సాగర్, రేవతి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



సుల్తానాబాద్ ప్రభాతవార్త

పట్టణంలోనే స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో మంగళవారం 38 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ్ర, షాదీ ముబారక్ చెక్కులను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పంపిణీ చేశారు. అనంతరం సుల్తానాబాద్ లోని 6, 7వ వార్డుల్లో రూ. 42 లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు తాము ఇచ్చిన హామీ ప్రకారం దశలవారీగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే 10 సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయని, త్వరలోనే అన్ని గ్రామాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన పేద ప్రజలకు ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోనే చరిత్ర సృష్టించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సాయిరి మహేందర్, మాజీ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్లు అందజేసిన పోలీసులు

ప్రభాత వార్త ఎలిగేడు

ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన పెద్ది పోచలు తన ఫోను పోగొట్టుకోవడంతో సి ఐ ఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి జూలపల్లి పోలీసులు ఫోను గుర్తించి బాధితునికి అప్పచెప్పారు ఎవరైనా దొంగతనానికి గురైన సీఐఆర్ పోర్టల్ లో నమోదు చేస్తే ఫోను వివరాలు పోలీసులు నమోదు చేసి మీ ఫోను మీకు అందజేస్తారని తెలిపారు

# అక్రమ వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు

– ప్రభుత్వ ఉద్యోగిని బెదిరించి, వసూళ్లకు పాల్పడిన ముగ్గురు వ్యక్తులు అరెస్ట్
– సిఐ నిరంజన్ రెడి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మెట్ పల్లి సర్కిల్ పరిధిలో ప్రజలను సెటిల్ మెంట్ల పేరట బెదిరిసస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ నిరంజన్ రెడ్డి అన్నారు.మెట్ పల్లి, ఇబ్రహీం పట్నం పరిసర ప్రాంతాలలో గత కొంత కాలంగా అక్రమ ఇసుక, మొరం రవాణా, భూమి సెటిల్మెంట్ దందాలు చేస్తూ వారి అక్రమాలపై ఎదురు తిరిగిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడుతున్న ముఠాను మంగళవారం అరెస్ట్ చేసి,కోర్టులో హాజరు పరచినట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.వివరాల్లోకి వెళితే.. సిఐ కథనం ప్రకారం.. మెట్ పల్లి మండలంలోని రాజేశ్వర్ రావుపేట గ్రామానికి చెందిన రెంజర్ల అజయ్, పట్టణంలోని ఇందిరానగర్ కు చెందిన బత్తుల భరత్, దుబ్బవాడకు చెందిన లక్ష్మణ్, రాజేశ్వర్ రావు పేట గ్రామానికి చెందిన రమేష్ అనే నలుగురు ఒక ముఠాగా ఏర్పడి గత కొంత కాలంగా అక్రమ ఇసుక, మొరం రవాణా చేస్తూ, సెటిల్మెంట్ దందాలు నిర్వహిస్తున్నారని,వీరు అమాయకులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని, వారి మాట వినని వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరించేవారు. భరత్ అనే వ్యక్తి గతంలో వివిధ నేరాలకు పాల్పడగా అతనిపై మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో రౌడీ షీట్ తెరిచారని, ఇతర కేసుల్లోనూ నిందితుడిగా ఉండగా.. గత నెల 12న రాజేశ్వర్ రావుపేట వద్ద వరద కాలువ నుండి అజయ్ అక్రమ మొరం రవాణా చేస్తుండగా ఇరిగేషన్ డీఈఈ లక్కంపల్లి అరుణోదయ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య అడ్డుకున్నారు. వెంటనే అజయ్ ఈ విషయాన్ని ఎన్నం రమేష్ కు ఫోన్ ద్వారా తెలియజేయగా అతను అక్కడికి వచ్చి డీఈఈ అరుణోదయ్ కుమార్ ను దూషించాడు. వారి అక్రమ రవాణాను అడ్డుకుంటే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతానని బెదిరించాడు,దీంతో డీఈఈ భయపడి అక్కడి నుంచి పారిపోయారు. ఆ తర్వాత బత్తుల భరత్ అనే వ్యక్తి డీఈఈ కి ఫోన్ చేసి కులం పేరుతో దూషించారని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని, చంపుతామని బెదిరించాడు. కేసు పెట్టకుండా ఉండాలంటే రూ. మూడు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు.ఆ తర్వాత గత నెల 15న జెట్టి లక్ష్మణ్ కూడా డీఈఈ కి ఫోన్ చేసి, వెంకట్రావుపేట గుట్ట వద్దకు వచ్చి మాట్లాడాలని, సమస్య పరిష్కరించుకోవాలని, లేకపోతే చంపుతామని బెదిరించాడు. దీంతో భయపడిన డీఈఈ అరుణోదయ్ కుమార్ భత్తుల భరత్ కు ఫోన్ ద్వారా రెండుసార్లు మొత్తం రూ. లక్ష పది వేలు పంపించి, నలుబై వేలు నగదు రూపంలో జెట్టి లక్ష్మణ్ కు ఇచ్చారని తెలిపారు.అలాగే తరుచూ డీఈఈకి ఫోన్ చేసి మిగతా లక్ష యాభైవేల రూపాయలు ఇవ్వాలని లేకపోతే చంపుతామని బెదిరింపులకి పాల్పడగా, వారి వేధింపులు తట్టుకోలేక డీఈఈ ఈనెల 6న ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా.. నలుగురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని, మార్చి 10న రాత్రి అజయ్, భరత్, లక్ష్మణ్ ను గండిహనుమాన్ దేవాలయం వద్ద అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రెండు సెల్ ఫోన్లు, రూ.80 వేల నగదు స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న మరో నిందితుడు ఎన్నం రమేష్ ను అతి త్వరలోనే పట్టుకొని కోర్టులో హాజరుపరుస్తామని సీఐ నిరంజన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎస్ ఐ అనిల్ లు తెలిపారు. మెట్పల్లి సర్కిల్ పరిధిలో ఎవరైనా సెటిల్మెంట్ దందాలకు పాల్పడితే, ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

## లిఫ్ట్‌లో పడి బెటాలియన్ కమాండెంట్ గంగారం మృతి

### నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
### సంతాపం తెలిపిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

సిరిసిల్ల బ్యూరో, మార్చి 11, ప్రభాతవార్త :





పరామర్శకు వెళ్ళి ప్రమాదవశాత్తు లిఫ్ట్‌లో పడిపోయి ఓ కమాండెంట్ మృత్యువాత పడిన ఘటన పోలీస్ వర్గాల్లో విషాదం నింపింది. సిరిసిల్ల పట్టణంలోని కొత్తబస్టాండ్ సమీపంలో అర్ధరాత్రి సమయంలో మూడవ అంతస్తు నుంచి లిఫ్ట్ దిగడానికి లిఫ్ట్ వద్దకు చేరుకున్న కమాండెంట్ లిఫ్ట్‌డోర్ లాగగానే ఓపెన్ కావడంతో కిందపడి తెలంగాణ సచివాలయ మాజీ సిఎస్ఓ, సిరిసిల్ల 17వ బెటాలియన్ కమాం డెంట్ తోట గంగారాం మృతి చెందారు. మూడవ అంతస్తులోంచి కిందకు దిగడానికి గంగారాం లిఫ్ట్ వద్దకు వచ్చాడు. లిఫ్ట్ ఐరన్ డోర్ లాగగానే ఓపెన్ అయి లిఫ్ట్ వచ్చిందనుకుని వెళ్లే క్రమంలో కిందడిపోయాడు. దీంతో మూడవ అంతస్తు నుంచి ఆయన గ్రౌండ్ ఫ్లోర్ లిఫ్ట్‌లో పడిపోవడంతో తీవ్ర గాయాలు కావడంతో వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగానే చనిపోయాడు. లిఫ్ట్ రాముందే డోర్ తెరచుకోవడంతో ఈ సంఘటన జరిగిందని బావిస్తున్నారు. కమాండెంట్ గంగారం చనిపోవడంతో పోలీసులు, కుటుంబ సభ్యులు బోరున విలపించారు. ప్రమాదవశాత్తు చనిపోయిన బెటాలియన్ కమాండెంట్ గంగారాం పార్థివదేహనికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నివాళులు అర్పించారు. అలాగే ఎఎస్‌పి చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఒకటవ బెటాలియన్ కమాండెంట్ మురళీకృష్ణ, 3వ బెటాలియన్ కమాండెంట్ జమీల్ ఫాష, 17వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ సాంబశివరావు, రాందాస్ స్థానిక బెటాలియన్ అధికారులు, సిబ్బంది నివాళులు అర్పించారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం సిద్దులం గ్రామానికి చెందిన గంగారాం సిరిసిల్లలో బెటాలియన్ కమాండెంట్‌గా విధులు నిర్వరిస్తున్నాడు. ఇది వరకు తెలంగాణ సచివాలయ సిఎస్ఓగా గంగారాం పని చేశారు. గంగారాం మృతి పట్ల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు సంతాపం తెలిపారు. పోలీసు శాఖకు ఉన్నత సేవలందిస్తున్న గంగారాం ప్రమాదవశాత్తు జరిగిన లిఫ్ట్ ప్రమాదంలో మరణించడం బాదకరమని కెటిఆర్ పెర్కోన్నారు. గంగారాం కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలిపారు.

## పాతదాంరాజ్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాల కు సౌండ్ సిస్టం వితరణ

మెట్ పల్లి,(మల్లాపూర్)ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని పాతదాంరాజ్ పల్లి గ్రామంలో స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలకు మంగళవారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, ప్యాక్స్ డైరెక్టర్ సుతారి రాజేందర్ రూ.10వేల విలువ గల సౌండ్ సిస్టం ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మా గ్రామం నుంచి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పాఠశాల తరగతి గదుల్లో విద్యార్థులు ల రాక్షణార్థం కిటికీ లకు దోమ తెరలు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా గ్రామంలోని 1 నుంచి 5వ తరగతి చదివే ప్రతి విద్యార్టీ ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి వరకు చదివే ప్రతి విద్యార్థికి సొంత నిధులతో రూ.3వేల స్కాలర్ షిప్ అందజేస్తానని ప్రకటించారు. హెచ్ఎం వేణు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కి సహాయం అందిస్తున్న ప్యాక్స్ డైరెక్టర్ సుతారి రాజేందర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి దాత సుతారి రాజేందర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ గజ్జి రాజారెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ వనిత, నాయకులు కొండ మధు, ఉపాధ్యాయులు భవాని, అరుణ్, అనురాధ, జెమ్లానాయక్, రమ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాలిక మృతి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంకు చెందిన బండారి రమ్య (14) అనే బాలిక తీవ్ర అనారోగ్యానికి గురై మంగళవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. బండారి పెద్ద రమేష్ – సంపూర్ణ దంపతుల కుమార్తె రమ్య గ్రామంలో పదవ తరగతి చదువుతుంది. ఇటీవల ఆమెకు జ్వరం రావడంతో వైద్యం చేయించుకున్న తర్వాత తగ్గింది. కాగా సోమవారం తిరిగి జ్వరం రావడంతో చికిత్స నిమిత్తం మంగళవారం ఆసుపత్రికి వెళ్లే లోపే మార్గమధ్యంలో ఆమె మృతి చెందింది. రమ్య మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

చందుర్తి మార్చి 10 ప్రభాత వార్త:

వేములవాడ కోరుట్ల ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన పోతరాజు గంగాధర్ (45) హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం. మల్యాల గ్రామానికి చెందిన పోతరాజు గంగాధర్ వ్యక్తిగత పనుల నిమిత్తం చందుర్తి మండల కేంద్రానికి వెళ్లి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా, మండలంలోని సనుగుల గ్రామానికి చెందిన శివరాత్రి రమేష్ అనే వ్యక్తి చందుర్తికి వెళ్తుండగా మల్యాల గ్రామ శివారులో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొట్టుకున్నాయి. ఈ సంఘటనలో గాయపడ్డ పోతరాజు గంగాధర్ తలకు తీవ్రమైనగాయాలయ్యాయి. మెరుగైన వైద్యం చేయించేందుకు హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## లింగంపేటలో శతాధిక వృద్ధురాలు మృతి

చందుర్తి,మార్చి 11: ప్రభాతవార్త:



చందుర్తి మండలం లింగంపేట గ్రామానికీ చెందిన శతాధిక వృద్ధురాలు బండారి నర్సవ్వ(102) వయోభారంతో మంగళవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నర్సవ్వకు ఆరుగురు సంతానం.ఐదుగురు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు వీరిలో ఒక కుమార్తె మృతి చెందింది, నర్సవ్వ ఎక్కువ సజ్జ, జొన్న రొట్టె, అంబలి, రాగి ముద్ద, పాలు, పెరుగు తింటూ ఆరోగ్యంగా ఉండేదని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మనవాళ్లు,మునిమానవాళ్లను కూడా ఆమె చూసిందని కుటుంబ సభ్యులు తెలిపారు, నర్సయ్య మరణ వార్త తెలవగా వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుమారుడు బండారి శేఖర్ ను ఓదార్చారు.

## గ్రూప్ 2 ఫలితాల్లో మండల వాసికి రాష్ట్రములో 24 వ ర్యాంకు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం మంగళవారం వెలువరించిన గ్రూప్ 2 ఫలితాల్లో మండల యువకుడు రాష్ట్రములో 24 వ ర్యాంక్ సాధించాడు. మండలములోని అనంతగిరి గ్రామానికి చెందిన గొట్టిపర్తి లక్షీ ్మ యాదయ్య ల కుమారుడు రాకేష్ రాష్ట్రములో ర్యాంక్ సాధించడం గర్వంగా ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు. అమ్మ నాన్నల ప్రోత్సహముతో మొదటి నుండి కష్టపడి ఉన్నత చదువుల నభ్యసిస్తున్న రాకేష్ ఇప్పటికే గ్రూప్ 4 ఫలితాల్లో ఉద్యోగం సాధించి విధులు నిర్వహిస్తున్నాడు. మారుమూల గ్రామములో జన్మించిన రాకేష్ పట్టుదలను ఆదర్శంగా తీసుకోవాలని యువకులు భావిస్తున్నారు.

## ఈనెల 26న అర్బన్ బ్యాంకు మహా సభలు

### అర్బన్ చైర్మన్ రాపల్లి లక్షీ ్మనారాయణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



అర్బన్ బ్యాంక్ అర్ధవార్షిక మహాసభలను ఈనెల 26 న నిర్వహించడం జరుగుతుందని అర్బన్ బ్యాంక్ చైర్మన్‌రాపల్లి లక్షీ ్మనారాయణ తెలిపారు . మంగళవారం అర్బన్ బ్యాంక్ లో నిర్వహించిన సమావేశంలో బ్యాంక్ చైర్మన్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులందరూ కేవైసీను అప్డేట్ చేయించుకోవాలని అన్నారు. బ్యాంకు సభ్యులు 7200 మందికి 4600 ఖాతాలు మాత్రమే ఉన్నాయని అన్నారు. ఖాతాలు లేని సభ్యులందరూ ఖాతాలు తీసుకొని డివిడెండ్ జమ చేసుకోవాలన్నారు.సిరిసిల్ల ప్రజలు అందరూ సద్వినియోగము చేసుకోవాలన్నారు. మహాసభ 26న పద్మశాలి కళ్యాణ భవన సంఘంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశములో ఉపాధ్యక్షులు అడ్డగట్ల మురళి కార్యవర్గ సభ్యులు,గుడ్ల సత్యానందం , చొప్పదండి ప్రమోద్ , పాటి కుమార్ రాజు ,బుర్ర రాజు , వేముల సుక్కమ్మ , అడ్డగట్ల దేవదాస్ , ఏనాగందుల శంకర్ వలుస హరిణి ,పత్తిపాక సురేష్ కొడం సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

# ఇసుక అందుబాటులోకి తేవాలి... ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలి

**-పసుపు, మొక్కజొన్న, కందులకు మద్దతు ధర కల్పించాలి**
**-ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించడమే నా ధ్యేయం**
**-పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మంగళ వారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి విలేకరుల నిర్వహించారు సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూజగిత్యాల పరిసర ప్రాంతాల్లో ఇసుక క్వారీలు లేకపోవడం తో ఇసుక అందుబాటులో లేక ఇబ్బంది గా మారింది.గతంలో రామాలయం వద్ద ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసి, నిర్వహణ లోపం తో మూసివేశారు.నిర్మాణ రంగానికి ఇసుక అందుబాటులో లేకపోవడం తో నిర్మాణ రంగం కుంటు పడుతోంది.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది.ఇసుకను అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు ధర్మ శాల స్థలంలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలి. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా, ఇసుక డంపులను అరికట్టడంలో జిల్లా కలెక్టర్ చొరవ అభినందనీయం. జగి త్యాల లో నిర్మాణ రంగానికి కీలకమైన ఇసుక స్టాక్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు లేఖ రాసీ, మాట్లాడానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.నిర్మాణ రంగంలో ఇసుక ప్రాధాన్యతను వివరిస్తూ సిరిసిల్ల క్వారి నుండి ఇసుక తీసుకువచ్చి, ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలనీ ఈ మేరకు కలెక్టర్, మినరల్ డెవలప్మెంట్ అధికారులకు లేఖ రాశాను.రైతులు వరికి ప్రత్యామ్నాయంగా సాగు చేసిన మొక్కజొన్న కు గతేడాది క్వింటాల్ కురు 2500 లకు పైగా ఉన్న ధర, మొక్కజొన్న మార్కెట్ కు చేరుకొనే సమయానికి ధర రూ.2000 లకు పడిపోవడంతో రైతులు ఆందోళన చెందు తున్నారు.కందులకుసైతం మద్దతు ధర కల్పించేందుకు కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీఎం కు లేఖ రాశాననీ గుర్తు చేశారు.పసుపు బోర్డు ఏర్పాటు తో పసుపు గిట్టుబాటు ధర లభిస్తుంది అని ఆశిస్తే పసుపు ధర మరింత తగ్గడం తో రైతులు ఆందోళన చెందుతున్నారు.పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాన్ని పరిగణనలోకి తీసుకొని మద్దతు ధర కల్పించాల్సిన అవసరం ఉంది.పసుపు రైతులకు అండగా నిలిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలి.పసుపు బోర్డు ఏర్పాటు పసుపు నాణ్యత పెంచడంతో పాటు, మద్దతు ధర కల్పించడం ప్రభుత్వ బాధ్యత గా భావించాలి.ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించకపోవడం పై విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, ఎమ్మెల్సీ అభ్యర్థులను పార్టీ సామాజిక కోణంలో ఎంపిక చేసినట్టు భావిస్తున్నాను అని అన్నారు.పదవితో సంబంధం లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల్లో ఒకడిగా సేవలు అందిస్తాను పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ దుర్గయ్య కమటాల శ్రీనివాస్ సురేందర్ , రాజేష్ స్వామి రెడ్డి, మైపాల్ తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

రాయికల్ ప్రభాతవార్త:





రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని శ్రీ లక్షీ ్మ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం మంగళవారం రోజున అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. మంగళ వాయిద్యాలతో, భక్తులు గోవిందా! జై శ్రీమన్నారాయ! అంటూ నామస్మరణ చేస్తుండగా ఆలయ అర్చకులు జగన్మోహన్చార్యులు, వేద పండితులు మరన్గంటి కళ్యాణ చార్యులు, వేదమంత్రోచ్చారణలతో స్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా జరిగింది. కళ్యాణ అనంతరం భక్తులు స్వామి వారికి ఓడిబియ్యం కుడుకలు కనుములు అందజేశారు. తర్వాత స్వామివారిని తులాభారం చేశారు.. అనంతరం భక్తులందరికీ అన్నదానం చేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బోడుగం మల్లారెడ్డి, సురకంటి నాగిరెడ్డి, సామల్ల వేణు, అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, రఘునాథ చార్యులు, కనపర్తి శ్రీనివాస్, ఉట్నూరి గంగాధర్, గ్రామ పెద్దలు, సీనియర్ నాయకులు, నాయకులు, యువకులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా పటిష్ట చర్యలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



రానున్న వేసవిలో నిరాటంకంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించాలని, అలాగే ప్రతి అధికారి వాళ్లకు నిర్దేశించిన హెడ్ క్వార్టర్స్ లో ఉండి రోజువారి లోడ్స్ ని సమీక్షి స్తూ వినియోగదారులకి మరియు రైతు లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యుత్తుని అందించాలని మంగళవారం సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీ సాలియ నాయక్ జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఏఈలు, ఏడీలు, డీఈ లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో 5వ రోజు ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ ఫస్టియర్ గణితము, వృక్షశాస్త్రము, పౌరనీతి శాస్త్రం, ఒకేషనల్ పరీక్షలు నిర్వహించారు. జగిత్యాల జిల్లాలో మంగళవారం జరిగిన ప్రథమ సంవత్సర గణిత శాస్త్రము వృక్షశాస్త్రము పౌరనీతి శాస్త్రము మరియు ఒకేషనల్ పరీక్షలలో 8021 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 7771 మంది విద్యార్థులు హాజరైనారు .250 మంది విద్యార్థులు గైర్హాజరైనట్టు పరీక్షల కన్వీనర్ బి నారాయణ తెలిపారు. మొత్తం 96. 9 శాతం హాజరైనారు విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఉదయం 8:45 నిమిషములకు సెంటర్లో వాటికి కేటాయించిన సీట్ కూర్చోవాలని తెలిపారు పరీక్షా కేంద్రంలో ఇంటర్ బోర్డు సెక్రటరీ ఆదేశాల ప్రకారము అన్ని పరీక్ష గదులలో గోడ గడియారం ఏర్పాటు చేసినట్లు దీని ద్వారా విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఏ విధమైన ఒత్తిడికి లోను కావద్దని ఏదైనా ఒత్తిడి సమస్య ఉంటే రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన టెలి మానస్ 14416 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి మానసిక వైద్యుల సలహాలు పొందాలని ఇది 24 గంటల ఫ్రీ సర్వీస్ అని తెలియజేశారు

## సుందరీకరణ పనుల వెంటనే చేపట్టాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలో గడియారం దగ్గర ఉన్నటువంటి ధర్మస్థల్ యొక్క సుందరీకరణ పనుల పున ప్రారంబించాలని విశ్వహిందూ పరిషత్ నగర శాఖ సభ్యులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ కి మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయినీ పద్మాకర్ నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ కుమార్ జిల్లా కోశాధికారి మామిడాల రాములు జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ నగర కార్యదర్శి ఎదురుగట్ల పరంధాము పాల్గొన్నారు.

## మాజీ మంత్రులు ప్రభుత్వ సలహాదారులతో సమావేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రభుత్వ సలహాదారులు కేశవరావును ఆయన నివాసంలో కలిసిన మాజీ మంత్రులు మరియు తెలంగాణ రాష్ట్ర మొదటి ఆర్థిక సంఘం ఛైర్మన్ జి. రాజేశం గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.తరువాత, మాజీ మంత్రులు మరియు తెలంగాణ రాష్ట్ర మొదటి ఆర్థిక సంఘం ఛైర్మన్ జి. రాజేశం గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు మరియు మాజీ శాసనమండలి సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించిఈ విషయం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి అపాయింట్మెంట్ ఇప్పించగలరని కోరడం జరిగింది.ఈ విషయానికి ప్రభుత్వ సలహాదారు కేశవ రావు సానుకూలంగా స్పందించారు.

## లక్‌పతి దీధీ స్కీమ్ ద్వారా మహిళా సాధికారత

కమలాపూర్, ప్రభాత వార్త:

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శనిగరం శాఖ ఆధ్వర్యంలో లక్‌పతి దీధీ అవేర్‌నెస్ ప్రోగ్రాం గూనిపర్తి, మాదన్నపేట, కమలాపూర్ మండలంలోని ఇతర గ్రామాలలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మహిళలను శక్తివంతం చేయడానికి రూపొందించిన కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం లక్‌పతి దీధీ పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కోసం లక్ష్యంగా పెట్టుకొని కార్యక్రమం నిర్వహించారు. వరంగల్ ప్రాంతీయ కార్యాలయ ప్రత్యేక అధికారి రవి వర్మ ప్రకారం ఈ కార్యక్రమం ప్రతి స్త్రీని లక్షాధికారిగా మారమని ప్రోత్సహించడం, ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యతను వర్మ వివరించి చెప్పారు. మహిళల సాధికారత ఆర్థిక చేరికలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాల్లో లక్‌పతి దీధీ పథకం ఒక భాగం అన్నారు. మహిళలకు అవసరమైన చేయూతను అందించడం కోసం కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ రాజశేఖర్, సెర్ప్ అధికారి మహేందర్, సిఏలు రజిత, రమ, సునీత, బీసీ రమేష్, సబ్ స్టాఫ్ దామోదర్, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీలో భారత్ స్కౌట్స్ అండ్ డేట్స్ దీక్షా స్వీకరణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీలో మంగళవారం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో దీక్ష స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ భీమ్ రావ్ మాట్లడుతూ విద్యార్థులు చదువుతోపాటు స్కౌట్స్ లో రాణించాలని, సమాజ సేవకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉపయోగపడుతుందని, క్రమశిక్షణ కూడా అలవడుతుందని, సమాజ నిర్మాణంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ పాత్ర కీలకమని అన్నారు. అనంతరం జగిత్యాల విద్యాధికారి కె రాము మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణను విద్యార్థులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. స్కౌట్ శిక్షణ ద్వారా విద్యార్థులలో చిన్నప్పటినుంచి దేశభక్తి, దైవభక్తి, క్రమశిక్షణ, సామాజిక సేవ అలబడుతుందని అన్నారు. అదే విధంగా జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి లో కవాతు పాల్గొన్న స్కౌట్స్ అండ్ గైడ్స్ కి ప్రశంస పత్రం ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తిలీవీది శ్రీ. వెంకటేశ్వర్లు, జిల్లా సెక్రెటరీ మధు సుధన్ , జిల్లా కమిషనర్ బియ్యాల హరి చరణ్ రావు , జాయింట్ సెక్రెటరీ జమున దీవీది,దీగిది, స్కౌట్స్ మాస్టర్స్ అండ్ గైడ్ కెప్టెన్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణకే తలమానికం... ఎన్డీఎస్ఎల్

**-చెరుకు రైతులకు మద్దతుగా బీజేపీ మహాధర్నా**
**-బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు**

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త:



తెలంగాణకే తలమానికం ఎన్డీఎస్ఎల్ కర్మాగారాలు అని బీజేపీ రాష్ట్ర నాయకులు, డాక్టర్ రఘు చిట్నేని అన్నారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇచ్చిన పిలుపు మేరకు మెట్ పల్లి పట్టణంలోని పార్టీ కార్యాలయం ఎదుట మంగళవారం జాతీయ రహదారిపై బైఠాయించి రైతులు, రైతు సంఘ ప్రతినిధులతో కలిసి మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు గంటపాటు రహదారిపై బైఠాయించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు హాజరై మాట్లాడుతూ.. 1947లోనే బోధన్ లో ఎన్డీఎస్ఎల్ కర్మాగారం ప్రారంభమైందన్నారు. కొన్ని సంవత్సరాలు చెరుకు రైతులకు లాభదాయకంగా ఉన్న ఎన్డీఎస్ఎల్ ను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిరక్ష్యం కారణంగా 2015లో లే ఆఫ్ ప్రకటించి మూసివేసారన్నారు. దీంతో సుమారు 15 వేల ఎకరాల్లో పంటను చెరుకు రైతులు నష్టపోతున్నారన్నారు. కర్మగారాలను అర్ధంతరంగా మూసివేయడంతో చెరుకు రైతులకు ఉపాధి లేక వారితో పాటు, వారి పిల్లల సైతం ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కాగా 2013లోనే బీజేపీ ఆధ్వర్యంలో ముత్యంపేట చక్కర కర్మగారాన్ని తెరిపించాలని డిమాండ్ చేస్తూ మెట్ పల్లిలో రైతులతో కలిసి పార్టీలకతీతంగా ధర్నా కార్యక్రమం నిర్వహించామని గుర్తు చేశారు. ప్రస్తుతం కర్మాగారం మూతపడడంతో చెరుకు రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి చెరుకు రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే చక్కర కర్మగారాన్ని తెరిపించాలని, కర్మాకారానికి సంబంధించిన భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కృషి మేరకు పసుపు బోర్డును సాధించుకున్నామని, పసుపు రైతుల సంక్షేమానికి పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, ధర్నా కార్యక్రమ కన్వీనర్, రాష్ట్ర నాయకులు ఏలేటి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్, నరేష్, రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, బీజేపీ నాయకులు, రైతు సంఘం నాయకులు బద్దం శ్రీనివాస్ రెడ్డి, గుంటుక సదాశివ్, వడ్డేపల్లి శ్రీనివాస్, పంచిరి విజయ్, రాజ్ పాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బింగి వెంకటేష్, దొనికెల నవీన్, డాక్టర్ వెంకట్ రెడ్డి, పీసు రాజేందర్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్, బొడ్ల నరేష్, గుగ్గిళ్ళ తుకారం గౌడ్, బొడ్ల ఆనంద్, పన్నాల రాఘవరెడ్డి, బొడ్ల గౌతమ్, జక్కుల జగదీష్, సదాశివ్, మహేష్, బొమ్మెల శంకర్, జుంగల ఆనంద్, రమేష్ యాదవ్, శ్రీనివాస్, సుంచు రణధీర్, రాజారెడ్డి, కొయ్యల లక్ష్మణ్, శ్రీధర్ రెడ్డి, చెట్లపల్లి సాగర్, కలాల సాయిచందు, ఇట్యాల నవీన్, కుడుకల రఘు, కలిగోట శ్రీకాంత్, కట్కం వేణుగోపాల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వార్త

### విద్యార్థులకు కంటి అద్దాలు అందజేసిన కమిషనర్

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఎస్బి హెచ్ కె స్క్రీనింగ్ టీం ద్వారా స్టూడెంట్ కు జగిత్యాల హాస్పిటల్ లో కంటి పరీక్షలు నిర్వహించి కమిషనర్ చేతుల మీదుగా స్టూడెంట్ కి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎండి జుబేర్ డాక్టర్ అంజిత్ రెడ్డి హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్ ప్రగతి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, టిఎంసి సోమిడి శివ, అశోక్, అనిల్, మెడికల్ ఆఫీసర్ అఫ్సాన్ నిషాత్ రాధా, ఫార్మసిస్ట్,సరిత ఏఎన్ఎం అధ్యాపక బృందం పాల్గొన్నారు

### ఇన్స్పైర్ అవార్డుకు విద్యార్థుల ఎంపిక

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:





ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఇన్స్పైర్ అవార్డుల కార్యక్రమం లో భాగంగా 2024-2025 సంవత్సరం కొరకు ఇబ్రహీంపట్నం మండలం నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు మండల విద్యాధికారి మధు తెలిపారు. మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల కోమటి కొండాపూర్ కు చెందిన 7 వ తరగతి విద్యార్థి ముక్కెర రనుషా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నం కు చెందిన 6వ తరగతి విద్యార్థి దుబ్బాక ప్రగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వర్షకొండ కు చెందిన 8 వ తరగతి విద్యార్థి ఆరెపెల్లి సాయి చందనలు వారి ఎగ్జిబిట్ లను గత సెప్టెంబర్ ఆన్లైన్లో పంపించగా, వీరి ఎగ్జిబిట్స్ ఉత్తమమైనవిగా ఎంపికచేసారని తెలిపారు. ఎంపికయిన ఒక్కో విద్యార్థికి10 వేల చొప్పున బ్యాంకు ఖాతాలో వేయనున్నారు. ఈ నగదుతో గైడ్ టీచర్ మార్గదర్శకంలో ఎగ్జిబిట్స్ తయారుచేసి జిల్లా స్థాయిలో నిర్వహించే సైన్స్ ఫేర్ లో ప్రదర్శిస్తారని ఎంఈవో మధు తెలిపారు.

## బక్కూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన యువకులు

భీమారం, ప్రభాతవార్త;



భీమారం మండల కేంద్రానికి చెందిన పస్తం గంగరాజు కు అత్యవసరంగా గుండె ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరం ఉందని డాక్టర్లు చెప్పగా వారి కుటుంబీకులు బక్కురి ఫౌండేషన్ చైర్మెన్ బక్కురి నరేష్ ను సంప్రదించారు. వారి సూచన మేరకు ఆడువల రమేశ్, ముద్రకొల నరేష్, కొత్తపెల్లి రాజేందర్, పస్తాం అంజయ్య వెళ్లి రక్తదానం చేశారు. వీరిని బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ నరేష్ మరియు కుటుంబీకులు, గ్రామస్తులు యువకులు అభినందించారు.

## భారతదేశం ప్రపంచానికే మార్గదర్శం

ధర్మపురి ప్రభాతవార్త:



భారతదేశం ప్రపంచానికే మార్గధర్శమని అఖిల భారత సమరసత కళావేదిక కన్వీనర్ అప్పల ప్రసాద్ తెలిపారు. సోమవారం రాత్రి నేరెళ్లలో శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శివాజీ యుద్ధ, రాజనీతిని ప్రపంచంలోని పలు దేశాలు అనుసరిస్తున్నట్లు వివరించారు. అన్ని రంగాల్లో దూసుకెళ్తున్న భారత్ రానున్న రోజుల్లో పరమ వైభవ స్థితికి చేరుకోనున్నట్లు తెలిపారు. యువతి, యువకులు రీల్స్ మోజులో పడకుండా లక్ష్యంపై దృష్టి సారించి ఉన్నత శిఖరాల ను అధిరోహించాలన్నారు. ప్రపంచంలో అత్యంత మానవీయ విలువలు కలిగిన దేశం భారతదేశం ఒక్కటేనని కొనియాడారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు తోడ్పడాలన్నారు. కార్యక్రమంలో శివాజీ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి ప్రభతవార్త:



వేసవిలో ధర్మపురి నియోజకవర్గంలో తాగు, సాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ సంబధిత అధికారులను ఆదేశించారు. రానున్న వేసవిలో నీటి సమస్య రాకుండా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి వివిధ శాఖల అధికారులతో మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగు నీరు సక్రమంగా అందించేలా ముందుగానే ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, తహాసిల్దార్ కృష్ణ చైతన్య, ఎంపిడి ఓ రవీందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, దేవస్థానం ఈ ఓ శ్రీనివాస్, మిషన్ భగీరథ , ఆర్ అండ్ బి శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ హుండీ లెక్కింపు

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మండలంలోని వెల్లుల్ల ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం రోజుకు సంబంధించిన హుండీ లెక్కించడం జరిగిందని కార్యనిర్వహణాధికారి కాంత రెడ్డి తెలిపారు. ఎల్లమ్మ దేవాలయంలో వివిధ సేవ టికెట్స్ ద్వారా వచ్చిన ఆదాయము రూ. 23601/,అమ్మవారి హుండీలు విప్పి లెక్కించగా రూ. 8555/, మిశ్రమ వెండి 3 గ్రాములు రాగా, మొత్తము ఆదాయము రూ. 32156/ సమకూరినట్లు దేవాదాయశాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కూకట్ల రాజేందర్, కల్వకుంట్ల అనిల్ రావు,గుంటుక కేశవ్,మేత చిన్నా బాయి పాల్గొన్నారు.



## ఖమ్మంపల్లి నుంచి భూపాలపల్లి వరకు

**రోడ్డు నిర్మాణానికి రూ.33.70కోట్ల నిధుల మంజూరు**

ముత్తారం, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 33 కోట్ల 70లక్షల నిధులు మంజూరు అయ్యాయి. మండలంలోని ఖమ్మంపల్లి నుంచి భూపాలపల్లి వరకు గతంలో రోడ్డుకు నిధులు మంజూరు కాగా, ఫారెస్ట్ క్లియరెన్స్ కు డబ్బులు లేక ఆగిపోవడంతో మంత్రి శ్రీధర్‌బాబు ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా భూపాలపల్లి వరకు రోడ్డు కోసం ఫారెస్ట్ క్లియరెన్స్ నిధుల కోసం జీవో నెంబర్ 113 ద్వారా 33కోట్ల 70లక్షల నిధులను మంజూరు చేయించారు. ప్రస్తుతం ఖమ్మంపల్లి నుంచి భూపాలపల్లి జిల్లాకు 42 కిలోమీటర్లు దూరం ఉండగా, ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే భూపాలపల్లి జిల్లాకు తాడిచర్ల నుంచి 18 నుంచి 20 కిలోమీటర్ల లోపే చేరుకోవచ్చు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్‌బాబుకు ఈ సందర్భంగా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్య ద్వారానే జీవితంలో వెలుగులు నిండుతాయి

**-మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య**
**-విద్యార్థులకు ప్యాడ్‌లు,పెన్నులు పంపిణీ**

తంగళ్ళపల్లి,మార్చి 11,ప్రభాతవార్త:



విద్య ద్వారానే ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నిండుతాయని కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి పదవ తరగతి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య అన్నారు.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థిని,విద్యార్థులకు గిఫ్ట్ స్మైల్ లో భాగంగా సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పంపిన ప్యాడులు, పెన్నులను తంగళ్ళపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గజభీంకార్ రాజన్న, మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య, మాజీ ఎంపీపీ పడిగల మానస లు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు కేటీఆర్ కానుకగా పరీక్ష ప్యాడులు, పెన్నులను అందించారని పేర్కొన్నారు.కొన్ని సంవత్సరాలుగా పదవ తరగతి విద్యార్థులకు కేటీఆర్ కానుకలను అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి మంచిగా పరీక్షలు రాసి ఉత్తమ జిపిఏ ను సాధించాలని తెలిపారు.పది ఫలితాల్లో మంచి ఫలితాలను సాధించి తల్లిదండ్రులతో పాటు పాఠశాలకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బండి జగన్, ఎగుర్ల కనకరాజు ,నేరెళ్ల అనిల్ గౌడ్, ఒగ్గు లింగం, పరకపెల్లి తిరుపతి, వెంగళ రమేష్, భానుమూర్తి, రమణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్**

తంగళ్ళపల్లి,మార్చి 11,ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షులు నక్క రవి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు కేటిఆర్ గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో ఎగ్జామ్ ఫ్యాడ్స్,పెన్నులను బిఆర్ఎస్ నేతలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా విద్యార్థులకు ప్యాడులు, పెన్నులను అందజేసిన కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్,మాజీ సర్పంచ్ గణప శివజ్యోతి,మాజీ ఎంపీటీసీ బుస్స స్వప్న లింగం,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గణప మదన్ మోహన్ రెడ్డి , బుస్స



లింగం,రాగిపెల్లి కిష్టారెడ్డి,బండి భాస్కర్, నెబూరి నవీన్, పెద్ది రాజు,టీచర్స్ వాసుదేవరావు , సజ్జనం శ్రీనివాస్, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం గ్రూప్స్ ఫలితాలను నిలిపివేయాలి

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బాలయ్య**

తంగళ్ళపల్లి,మార్చి 11,ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు గ్రూప్స్ ఫలితాలను ప్రభుత్వం నిలుపుదల చేయాలని తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట మండల ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సావనపల్లి బాలయ్య మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మండల కేంద్రాలలో ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు గ్రూపు 1, గ్రూప్ 2, గ్రూప్ 3, వివిధ పరీక్షల ఫలితాలను ప్రభుత్వం నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం మా న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆవునూరి రమేష్,గౌరవాధ్యక్షుడు మల్యాల లచ్చయ్య,మండల కార్యదర్శి దేవయ్య, రవి, శంకర్, నరేష్, రాజశేఖర్,వెంకటేష్, అంజయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 26న అర్బన్ బ్యాంకు మహా సభలు

**-అర్బన్ చైర్మన్ రాపల్లి లక్ష్మీనారాయణ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

అర్బన్ బ్యాంక్ అర్ధవార్షిక మహాసభలను ఈనెల 26 న నిర్వహించడం జరుగుతుందని అర్బన్ బ్యాంక్ చైర్మన్‌రాపల్లి లక్షీ ్మనారాయణ తెలిపారు . మంగళవారం అర్బన్ బ్యాంక్ లో నిర్వహించిన సమావేశంలో బ్యాంక్ చైర్మన్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులందరూ కేవైసీను అప్డేట్ చేయించుకోవాలని అన్నారు. బ్యాంకు సభ్యులు 7200 మందికి 4600 ఖాతాలు మాత్రమే ఉన్నాయని అన్నారు. ఖాతాలు లేని సభ్యులందరూ ఖాతాలు తీసుకొని డివిడెండ్ జమ చేసుకోవాలన్నారు.సిరిసిల్ల ప్రజలు అందరూ సద్వినియోగము చేసుకోవాలన్నారు. మహాసభ 26న పద్మశాలి కళ్యాణ భవన సంఘంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశములో ఉపాధ్యక్షులు అడ్డగట్ల మురళి కార్యవర్గ సభ్యులు,గుడ్ల సత్యానందం , చొప్పదండి ప్రమోద్ , పాటి కుమార్ రాజు ,బుర్ర రాజు , వేముల సుక్కమ్మ , అడ్డగట్ల దేవదాస్ , ఏనాగందుల శంకర్ వలుస హరిణి , పత్తిపాక సురేష్ కొడం సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ మడేలేశ్వర స్వామి సీతాలమ్మ శివపరివారము శ్రీ మహా సరస్వతి ధ్వజస్తంభ ప్రతిష్ట

ఎల్లారెడ్డిపేట,ప్రభాతవార్త :

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి రజక సంఘం ఆధ్వ ర్యంలో శ్రీ మహా మడేలేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ మడే లేశ్వర స్వామి సీతాలమ్మ శివపరి వారము శ్రీ మహా సరస్వతి ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలను శ్రీ సుఖానంద నాథ దీక్ష నామాం కింతులు బ్రహ్మశ్రీ శ్రీ రాచర్ల రఘురామ శర్మ గారి ఆధ్వర్యంలో ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు ఈనెల 8,, 9, 10, 11 మంగళవారం వరకు కన్నుల పండవగా జరిగాయి. మంగళవారం ఉదయం రజక సంఘం ఆధ్వ ర్యంలో మహిళలు ఇంటికో బోనం ఎత్తారు గొల్లపల్లి నుండి పోచమ్మ గుడి వరకు డప్పు చప్పులతో పోతరాజుల విన్యాసాలతో శివసత్తుల పూనకాలతో ఊరేగింపు పెద్ద ఎత్తున నిర్వహించారు. ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు రజక సంఘం అధ్యక్షులు పెద్దూరి సాలయ్య ప్రతినిధులు పెద్దూరి అంజయ్య దేవరాజు దండు నరసయ్య కేశం పెల్లి దేవయ్య దండు ఎల్లయ్య కేశపల్లి సంజీవ్ పెద్దూరి అజయ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శ్రీ మహా మడేలేశ్వర స్వామి దేవాలయాన్ని ఆవరణలో నిర్మించిన శ్రీ మహా సరస్వతి మాతాను బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి, గంట బుచ్చా గౌడు, మూర్తి వెంకటేష్, గోగూరి శ్రీనివాస్ రెడ్డి ముచ్చ రాజి రెడ్డి, పందిళ్ళ సుధాకర్ గౌడ్ , ముద్రకోళ సాయి ప్రేమ్, ప్రశాంత్ రెడ్డి ,బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డ వేయిన గోపి నాయకులు దాసరి గణేష్ పందిళ్ళ మధు, శాగ లక్ష్మణ్ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డిపేట సింగల్ విండో ప్రెసి డెంట్ గుండా రపు కృష్ణారెడ్డి మాజీ జెడ్ పి టి సి చీటి లక్ష్మణరావు, సింగిల్ విండో డైరెక్టర్ కృష్ణ హరి ఏఎంసీ మాజీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్ లు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# శ్రీ అష్టలక్ష్మి దేవాలయంలో ఘనంగా దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రం బైపాస్ రోడ్డు సమీపంలోని శ్రీ అష్టలక్షి ్మ దేవాలయంలో దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా మంగళవారం ఉదయం బేరి తాడనం దేవత ఆహ్వానం అగ్ని ప్రతిష్ట హోమారంభం ధ్వజా రోహణం కార్యక్రమాలు జరిగాయి ఈ కార్యక్రమానికి ప్రముఖ జ్యోతిష్య వాస్తు పౌరాణిక వేద పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాల ఆచార్య కౌశిక విచ్చేసి అగ్ని ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు భక్తులందరికీ మంగళ శాసనాలు అందించారు ఆలయ అర్చకులు రమేష్ పాండే చిన్న జీయర్ స్వామి ఆశ్రమం నుండి వేంచేసిన శ్రీమాన్ వంశీకృష్ణమాచార్య బ్రహ్మోత్సవాలను నడిపించారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గరి పల్లి శశి కుమార్ డాక్టర్ వందన

## సిరిసిల్ల వార్త

# సోమారం పేటలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలోని సోమారంపేట గ్రామంలో మంగళవారం సిసి రోడ్డు పనులు ప్రారంభించారు .మానకొండూరు నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకుగ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రియాంక ప్రారంభించారు. స్మశాన వాటికకు వెళ్లే దారి పొడవునా సిసి నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐరెడ్డి సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వడ్డే నరసింహారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతు దీక్షకు సంఘీభావంగా బిజెపి నాయకులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



గత వారం రోజులుగా రిలే నిరాహారదీక్ష చేస్తున్న మండల రైతులకు బిజెపి నాయకులు మంగళవారం సంఘీభావం తెలిపారు. ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో 11/6 కాలువ పనుల నిమిత్తం రైతులు చేస్తున్న నిరాహార దీక్షలో బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్, తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న కాలువ పనులను త్వరగా పూర్తి చేయాల్సిన బాధ్యత అధికార పార్టీ పైన ఉందని పేర్కొన్నారు. పనులు పూర్తి చేయని పక్షంలో ఉద్యమం ఇంకా ఉధృతం అవుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన కచ్చితంగా పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇటికాల రాజు, నాగుల శ్రీనివాస్, సిలువేరు ప్రశాంత్, అమ్ముల అశోక్, దండ వేణి రజనీకాంత్, తుమ్మనపల్లి కమలాకర్ రైతులు పాల్గొన్నారు.

# బిసి సంఘం గర్జనపెల్లి గ్రామ కమిటీ నియామకం

**గ్రామ అధ్యక్షులుగా పెంట మల్లేశం**

వీర్నపల్లి ప్రభాత వార్త:

జాతీయ బీసీ సంక్షేమ సంఘం వీర్నపల్లి మండల అధ్యక్షులు పర్మాల మల్లేశ్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు మండలంలోని గర్జనపల్లి గ్రామ బిసి సంక్షేమ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులుగా పెంట మల్లేశం, ఉపాధ్యక్షులుగా ఎలగందుల చిరంజీవి,దండు మల్లేశం,ప్రధాన కార్యదర్శిగా గుమ్మడి రాజు,కార్యదర్శి దుంపటి భాస్కర్, సలహాదారులు శనిగరం మల్లేశం,దసరాం సత్తయ్య, కార్యవర్గ సభ్యులుగా గుమ్మడి భాస్కర్, చీకోటి బాలకిషన్, అబ్బనవేని సంతోష్, దేశరాజు సత్తయ్య , శనగరం భాస్కర్, పెంట దేవరాజు, కోడిమేల రజనీకాంత్ , నియమిస్తూ నియామక పత్రం అందజేయడం జరిగింది.



# విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా -విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేసిన కలెక్టర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:





ఉత్తమ భోధన అందించడంతో పాటు, విద్యార్థుల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల విద్యాలయాన్ని సందర్శించి, దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. జాతీయ అంధత్వ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆర్.బి.ఎస్.కె. మొబైల్ హెల్త్ బృందాలు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా, జిల్లాలో మొత్తం 2,010 మంది విద్యార్థులు దృష్టి లోపంతో బాధపడుతున్నారని నిర్ధారించారు. జిల్లా వ్యాప్తంగా 338 కంటి అద్దాలను పంపిణీ చేయడం జరిగిందని, అవసరమైన వారికి శస్త్ర చికిత్సల కోసం హైదరాబాద్ లోని సరోజిని కంటి ఆసుపత్రికి అందించారని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా రజిత వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు తమకు వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకుని చదువులో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి, మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. విద్యాలయంలోని తరగతి గదులను, కిచెన్, స్టోర్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే వివరాలను విద్యార్థులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తనకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడి పరీక్షలు ఎలా రాస్తున్నారు అని అడిగారు. విద్యార్థులతో నిత్యం సాధన చేయించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. సంపత్, ఆర్.బి.ఎస్.కె. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. నయీం జహా, మెడికల్ ఆఫీసర్ కృష్ణవేణి, తదితరులు ఉన్నారు.

# గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన విప్**

**-ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్**

మేడిపల్లి, ప్రభాతవార్త:

గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. మంగళవారం మేడిపల్లి, భీమారం మండల పరిధిలోని కొండాపూర్, ఈదుల లింగంపేట, భీమారం, మేడిపల్లి మండల కేంద్రం, కట్లకుంట గ్రామాల్లో ఈజీఎస్ నిధులతో పలు సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు.. మేడిపల్లి మండల కేంద్రంలో ఇఫ్తార్ విందులో పాల్గొనన్న ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి వీధికి సిసి రోడ్డు నిర్మాణం చేపడతానని తెలిపారు.. ప్రజా ప్రభున్నత్వలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు..పలు దేవాలయాల సందర్శగోవిందారం గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు.. స్వామివారి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు..కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభంభీమారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రభుత్వ విప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్, దాసరి శంకర్, బొంగోని రాజగౌడ్, పుల్లూరి దేవన్న, బక్కూరి



నరేష్, ఉరిమడ్ల నర్సయ్య,ముస్కెమ్ జలెందరు, సీనియర్ నాయకులు మరిపెల్లి స్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**వేములవాడ ఎమ్మెల్యే,**

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

కథలాపూర్ (మార్చి 11 ప్రభాతవార్త):



ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం కథలాపూర్ మండలం తండ్రియాల గ్రామంలో పల్లెదవఖాన, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గది నిర్మాణానికి గంభీర్పూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శితీశీరీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కంటి అద్దాలను ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పెద విద్యార్థికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు..రాష్ట్రంలో ఇప్పటికే 55 ఇంటిగ్రేటెడ్ నిర్మాణం కోసం 200 కొట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు..

రాష్ట్రంలోని ఎస్సి, ఎస్టీ, బీసీ విద్యార్థులకు సైతం ఇంటర్నేషనల్ స్థాయిలో విద్య అందిస్తున్నామన్నారు..గత పదేళ్లుగా నిరక్ష్యంగా మారిన విద్యలో మార్పు తీసుకువచ్చి, పెద విద్యార్థులకు మంచి విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు.. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగి తల్లిదండ్రుల ఆశాయలను నెరవేర్చాలన్నారు.. రాళ్లవాగు ప్రాజెక్టు ద్వారా కథలాపూర్ మండల రైతాంగానికి సాగునీరు అందించడానికి చెడిపోయిన కాలువల నిర్మాణం కొనసాగుతుందని పేర్కొన్నారు.. పాఠశాలల్లో విద్యార్థుల యోగ క్షేమాలు చూసుకొనే బాధ్యత ప్రభుత్వాన్నిదని, రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు..అదునపు తరగతి గది, బాత్రూంలో నిర్మాణానికి హామీతండ్రియాల మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు టాయిలెట్ సౌకర్యాలు, అదనపు తరగతి గదులు లేక ఇబ్బంది పడుతున్నామని విద్యార్థులు ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తండ్రియాలలో ఐదు లక్షలతో టాయిలెట్ల నిర్మాణం, 15 లక్షలతో అదనపు తరగతి గది, గంభీర్ పూర్ ఒక బ్లాక్ టాయిలెట్స్, ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు.. వీలైనంత త్వరగా నిర్మాణం చేసి వినియోగంలోకి తేవాలని తెలిపారు.

.పలు దేవాలయాలు సందర్శన

కథలాపూర్ మండలం గంభీర్పూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని, తక్కలపల్లి గ్రామంలో ఆండాల్ సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో రుద్రంగి కథలాపూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పుండ్ర నారాయణరెడ్డి చిలుకల తిరుపతి పిసిసి సభ్యులు తొట్ల అంజయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ . జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ మండల కాంగ్రెస్ నాయకులు ధనుంజయ్ పులి హరిప్రసాద్ శ్రీహరి మాజీ సర్పంచ్ గడిల గంగా

## నరసింహస్వామి ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ చల్ గల్ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారి వెంట రూరల్ మండల అధ్యక్షుడు జున్ను రాజేందర్ గంగాధర్ వెంకన్న రమేష్ కోల రాజన్న సురేష్ నరేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ కవాతు ఉత్సాహంలో పోలీస్ బ్యాండ్ ప్రాముఖ్యత ఎంతో ఉంది

**జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



భావోద్వేగాలకు తగ్గట్టుగా సంగీత భానులను వినిపించే పోలీస్ బ్యాండ్ పోలీసు శాఖలో ఎంతో ప్రాధాన్యత కలిగిన భాగంగా నిలుస్తుందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో ఎస్పి చేతులమీదుగా పోలీస్ బ్యాండ్ సిబ్బంది కి స్పోర్ట్ డ్రెస్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ... పోలీస్ కవాతు ఉత్సాహంగా నిర్వహించడంలో బ్యాండ్ ప్రాముఖ్యత చాలా అవసరం అని పోలీస్ బ్యాండ్ పోలీసు శాఖలో ఎంతో ప్రాధాన్యత కలిగిన భాగంగా నిలుస్తుందని ఇది కేవలం సంగీత బృందంగా కాకుండా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో జరిగే అధికారిక వేడుకలు అయన స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం, అమరవీరుల దినోత్సవం, పోలీసు పరేడ్‌లు, గౌరవ వందన కార్యక్రమాల్లో పోలీస్ బ్యాండ్ ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణగా ఉంటాయని అన్నారు. పోలీస్ శాఖలో పనిచేసే సిబ్బందితో పోలీస్ బ్యాండ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నరు. ఈ మధ్యకాలంలో జరిగిన కార్యక్రమంలో పోలీస్ బ్యాండ్ పనితీరు ప్రశంసనీయంగా ఉందని ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమం అదనపు ఎస్పి బీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు మరియు బ్యాండ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ ఏరియాలో సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి కాలనీవాసుల వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ళు లేని పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ జగిత్యాల అర్బన్ కాలనీవాసులు పలు సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జగిత్యాల అర్బన్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఏరియాలో సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కాలని పక్కన ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ నుండి వచ్చే పొగ వల్ల కాలనీ వాసులకు ఇబ్బందిగా ఉందని దీన్ని వేరే చోటికి తరలించాలని వారు ఎమ్మెల్సీని కోరారు. అలాగే నీటి సమస్య తీవ్రంగా ఉందని దీంతో కాలనీవాసులం నీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నామని, వేసవి కాలం మరింత జటిలం కాకుండా అధికారులకు తగు ఆదేశాలివ్వాలని వారు జీవన్ రెడ్డిని కోరారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ ను కలిసి విజ్ఞప్తి చేశామని జగిత్యాల అర్బన్ కాలనీవాసులు స్వామీ, కిషోర్, గంగాధర్, శివాజీ, జే.శైలజ,ఖలీల్, జగిత్యాల అర్బన్ కాలనీవాసులు, కమిటీ సభ్యులు తెలిపారు

# మహిళా ఉద్యోగులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

### ఆరోగ్య మహిళ కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ఇంటి పనులతో పాటు ఉద్యోగ బాధ్యతల్లోనూ కీలకపాత్ర పోషిస్తున్న మహిళా ఉద్యోగులు తమ ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని టిఎన్జీవో భవన్లో మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహించారు. ఈ క్యాంపును జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు కుటుంబ పనులతో పాటు ఉద్యోగ జీవితంలో తీరిక లేకుండా ఉంటారన్నారు. కచ్చితంగా వారు ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. జిల్లా యంత్రాంగం తరపున అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. మహిళ ఉద్యోగులు కూడా ఈ పరీక్షలు ఉచితంగా చేయించుకోవచ్చని తెలిపారు. సుమారు 50 వేలు ఖరీదు చేసే 45 రకాల పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని తెలిపారు. ప్రత్యేకంగా ఉద్యోగుల కోసం ఈ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ బిపి పరీక్ష



చేయించుకున్నారు. మహిళా ఉద్యోగులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీజీవో అధ్యక్ష కార్యదర్శులు కాళీ చరణ్, రవీందర్ రెడ్డి, టీఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంగెమ్ లక్ష్మణరావు, డిడబ్ల్యూఓ సబిత, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పది అయినా తెరుచుకోని ప్రభుత్వ హాస్పిటల్

### గంటల తరబడి ఎదిరి చూసిన ప్రజలు

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండల కేంద్రం లోని ప్రభుత్వ హాస్పిటల్ మంగళవారం రోజున ఉదయం 10గంటలు అయినా తాళాలు తీయకపోవడం తో చికిత్స నిమిత్తం హాస్పిటల్ కి వచ్చిన వివిధ గ్రామాల ప్రజలు ఎదిరి చూడాల్సి వచ్చిందని ప్రభాత వార్త తో తెలిపారు. ఉదయం 9గంటలకు తెరుచుకోవాల్సిన హాస్పిటల్ 10 గంటలు అయినా తెరుచుకోలేదని, ఏ ఒక్క సిబ్బంది కూడా హాజరు కాలేదని కొండాపూర్ గ్రామానికి చెందిన మాతంగి బాబు తెలిపాడు. తాళం తీసిన తరువాత కూడా సిబ్బంది సకాలంలో రాలేదని తాను కొలస్ట్రాలు, రక్త పరీక్ష నిమిత్తం వచ్చానని గంటల తరబడి ఎదిరి చూశానని అన్నాడు. ఇక ఓపి కోసం కూడా చూశానని మెడికల్ ఆఫీసర్ కూడా అందుబాటులో 10:30 వరకు కూడా రాలేదని అన్నాడు.



తాము కార్పొరేట్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకునే ఆర్థిక స్థోమత లేదని, ఇలా పేదవారి జీవితాలతో ఆడుకోవద్దని మండల ప్రజలు వేడుకుంటున్నారు. హాస్పిటల్ పనితీరుపై ఉన్నత అధికారుల తనిఖీలు లేకపోవడం వలనే సిబ్బంది ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తూ సమయ పాలన పాటించడం లేదని, ఉదయం 9నుండి సాయంత్రం 4గంటల వరకు వైద్య ఆరోగ్య సేవల్ని అందించాల్సిన సిబ్బంది నిరక్ష ్యల్లి గా వ్యవహరిస్తున్నారని చిగురుమామిడి మండల, గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.

## జడ్పీహెచ్ఎస్ విద్యార్థినికి బంగారు పతకం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



ఇంటర్నేషనల్ షావోలిన్ కుంగ్ ఫు, పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి టోర్నమెంటులో కరీంనగర్ జిల్లా గంగాధర మండలం ఒద్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని తపస్విని బంగారు పతకం సాధించింది.ఈ టోర్నమెంట్లో ఏడు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు తెలంగాణలోని పలు జిల్లాల విద్యార్థులు పాల్గొనగా తపస్విని కుంగ్ ఫు 14 సంవత్సరాల విభాగంలో బంగారు పతకం సాధించింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థిని తపస్వినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గంగాధర మండల విద్యాధికారి ప్రభాకర్ రావు, ప్రధానోపాధ్యాయులు శ్రీ వేణి, విజయ లక్ష్మి ృ పాల్గొన్నారు.

## నగరంలో గంజాయి చాక్లెట్ ల కలకలం

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:

నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో గంజాయి చాక్లెట్ లు విక్రయిస్తున్న ఇద్దరినీ త్రీ టౌన్ పోలీస్ లు అదుపులోకి తీసుకున్నారు. ఓపెన్ జిమ్ వద్ద ఇద్దరు వ్యక్తులు గంజాయి చాక్లెట్స్ అమ్మడానికి రాగా పెట్రోలింగ్ డ్యూటీలో ఉన్న పోలీసులు ఇద్దరిని తనిఖీచేయగా వారి వద్ద సుమారు 3000 రూపాయల విలువ కలిగిన ఒక కేజీ 460 గ్రాములు గంజాయి చాక్లెట్లు వున్న ఆరు ప్యాకెట్లు లభ్యమయ్యాయి. వాటిని పంచుల సమక్షంలో సీజ్ చేసి నిందితుల రెండు మొబైల్ ఫోన్ లు సీజ్ చేశారు .పట్టుబడిన నిందితులు మహేష్ కుమార్ గౌతమ్( 40) ఉత్తర ప్రదేశ్ కు చెందినవాడని ప్రస్తుతం కాపు వాడ లో స్థిరపడ్డాడు. మరొక నిందితుడు బబ్లూ 24 కూడా ఉత్తరప్రదేశ్ కాగా ప్రస్తుతం అశోక్ నగర్ లో ఉంటున్నట్లు గుర్తించారు. ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు సీఐ జాన్ రెడ్డి తెలిపారు.

## టౌన్ ఏసీపీ కార్యాలయం తనిఖీ చేసిన సిపి

కరీంనగర్ క్రైమ్,ప్రభాత వార్త:



కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని టౌన్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని మంగళవారం సిపి గౌస్ ఆలం సందర్శించారు. కార్యాలయంలో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసి వాటికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్నందున, వాటి బారిన పడకుండా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు వన్ టౌన్ బిల్లా కోటేశ్వర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి, ఉమెన్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీలత , సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

### జిల్లా ప్రిన్సిపల్ జడ్జి ప్రతిమ టీఎన్జీవో భవన్లో ఘనంగా మహిళా దినోత్సవం

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:




మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి ప్రతిమ అన్నారు. గెజిటెడ్ అధికారుల యూనియన్, నాన్ గెజిటెడ్ అధికారుల యూనియన్ ఆధ్వర్యంలో టీఎన్జీవో భవన్లో మంగళవారం మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా జడ్జి ప్రతిమ మాట్లాడుతూ మహిళలు తప్పనిసరిగా చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. బాలురతో సమానంగా బాలికలను పెంచి ఉన్నత చదువులు చెప్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.చదువుతోనే సమాజంలో గౌరవం, గుర్తింపు వస్తాయని, ఉన్నత చదువులు చదవాలని బాలికలకు సూచించారు. మహిళలు ఏ రంగంలో ఉన్న బాధ్యతలు మర్చిపోవద్దని, అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. అవకాశం సద్వినియోగం చేసుకోవాలి కలెక్టర్




పమేలా సత్పతి మహిళలకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఇంటి పనులు, ఉద్యోగ విధులతో సమన్వయం చేసుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. ఉన్నత చదువులు, ఆర్థిక అభివృద్ధి సాధిస్తే మహిళా సాధికారత వస్తుందన్నారు. మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు కార్యక్రమానికి ముందు మహిళా ఉద్యోగులకు టీఎన్జీవోభవన్లో ఆటల పోటీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ పోటీలను ప్రారంభించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, టీఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి సంగెమ్ లక్ష్మణరావు, ఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులు మడిపల్లి కాళీ చరణ్, అడ్ల రవీందర్ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా.. శ్రీ లక్ష్మినర్సింహా స్వామి కళ్యాణ మహోత్సవం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



దక్షిణ భారతంలో ఎన్నో దశాబ్దాలుగా పూజలందుకుంటన్న ఆలయాలలో కరీంనగర్ జల్లా ఇల్లందకుంట మండలం చిన్నకొమిటిపల్లి గ్రామ శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి ఆలయం ఒకటి. స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితులు ప్రదీప్ శర్మ, నవీన్ శర్మల ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నుండి స్వయంభు శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామిని పట్టువస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి, హనుమాన్ దేవాలయంలో ఎదుర్కోళ్లను నిర్వహించారు. గ్రామంలోని పురవీదుల గుండా కోలాట నృత్యాలు చేస్తూ, ఊరేగింపు నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రదీప్‌శర్మ, ఇల్లందకుంట అర్చకులు నవీన్‌శర్మల ఆధ్వర్యంలో లక్ష్మినర్సింహాస్వామి కళ్యాణఘట్టాన్ని వేదమంత్రోశ్ఛరణల మధ్య కన్నుల పండుగగా, వందలాది మంది భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ చిట్ల చంద్రమౌళి, దంపతులు, చుక్క అరుణరాణి రంజీత్‌కుమార్, చుక్క రజిత వేణుగోపాల్ దంపతులు స్వామివారికి కళ్యాణ పట్టువస్త్రాలను సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కళ్యాణ తంతును వీక్షించారు. లక్ష్మినర్సింహాస్వామి నామస్మరణతో ఇల్లందకుంట మండలంలోని చిన్నకొమిటిపల్లి గ్రామం మారుమ్రోగింది. కళ్యాణ తంతు అనంతరం అన్నప్రసాద వితరణ చేసి, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ ముడెడ్ల రమేష్, కోశాదికారి చుక్క వెంకటేశ్వర్లు, జవ్వాజి వాణి వేణు, డైరెక్టర్లు చిట్ల శ్రీనివాస్, మూడెడ్ల శ్రీనివాస్, నెల్లి శేషు, బుర్ర రఘు, కొత్తపల్లి శంకర్, గూడెపు రమేష్, మారెపల్లి రాజయ్యలతో పాటు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

**సొంత ఖర్చుతో కళ్యాణ మంటపాన్ని ప్రారంబించిన మాజీ ఎంపిపి..**

చుక్క అరుణ రంజిత్ దంపతులు 30లక్షల రూపాయలతో స్వయంభు శ్రీ లక్ష్మినర్సింహాస్వామి ఆలయం వద్ద ఫంక్షన్ హాల్ నిర్మంచి, ప్రారంబోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇల్లందకుంట, జమ్మికుంట మండలాల ప్రజల సౌకర్యార్థమై లక్ష్మినర్సింహాస్వామి ఆలయ ప్రాంగణంలో సువిశలమైన కళ్యాణమంటపాన్ని సొంతఖర్చులతో 30లక్షల రూపాయాలతో నిర్మంచి, ఈ కళా ్యణ పర్వదినం నాడు ప్రారంభించడం, పరిసర గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆలయాన్ని అన్ని విధాలుగా మరమ్మత్తులు చేసి సర్వంగా సుందర ంగా అలంకరించారు.

## వడ దెబ్బ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-- హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



వేసవి కాలం ఎండల తీవ్రతలకు ఉష్ణోగ్రతలు పెరగటం వల్ల ప్రజలు వడ దెబ్బకు గురయ్యే అవకాశం వుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ ఎ. మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని విలాసాగర్ గ్రామంలో వ్యవసాయ, ఉపాధి హామీ కూలీలకు వడ దెబ్బ పై ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగహన కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, ఉపాధి హామీ కూలీలకు వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించారు. వడ దెబ్బ నివారణకై ప్రజలు, కూలీలు అందరూ రోజుకి 10 గ్లాసుల కన్నా ఎక్కువ నీరు త్రాగాలని, బయటికి వెళ్లినప్పుడు గొడుగు, టోపీ, తలపాగ, తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఉదయం, సాయంత్రం ఎండ లేని సమయంలో పనులు చేసుకోవాలని కూలీలకు సూచించారు. ఎండ వేడిమికి డిహైడ్రెషన్ కాకుండా ఉండడానికి ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగాలని సూచించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలందరికి ఓఆర్ఎస్ పాకెట్స్ ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ రత్న కుమారి, ఏఎన్ఎం లు సౌందర్య, మంజుల, ఆశా కార్యకర్తలు ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

కమలాపూర్, ప్రభాత వార్త:

ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) వారి ఆధ్వర్యంలో దీర్ఘకాల అభ్యర్థనలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఎమ్మార్పీఎస్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు అనేక డిమాండ్లను ప్రభుత్వం ముందుకు తెచ్చారు. ఈ దీక్షల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా, మండల నేతలు ముత్యాల రమేష్ మాదిగ, చిలువేరు సంపత్ మాదిగ, ఇసంపెల్లి రమేష్ మాదిగ, ఇసంపెల్లి రాజు కుమార్ మాదిగ, శనిగరపు జనార్ధన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## గూడూరులో విద్యుత్ అధికారుల పొలం బాట

కమలాపూర్, ప్రభాత వార్త:



రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలోనే తెలుసుకుని పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ కమలాపూర్ ఏఈ రాములు ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన పొలం బాట కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ రాములు, అధికారులు, సిబ్బంది వంగిపోయిన స్తంభాలను సరిచేసి చెడిపోయిన కెపాసిటర్లు బిగించారు. వదులుగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేశారు. అనంతరం వర్షాకాలంలో ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఈ రాములు మాట్లాడుతూ విద్యుత్ రైతులు సమస్య వచ్చినప్పుడు సొంతంగా మరమ్మతులు చేయవద్దని అన్నారు. సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. రైతులు పొలాల్లోని మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని, తద్వారా నాణ్యమైన విద్యుత్ అందుతుందని తెలిపారు. ఏఈ రాములు, కమలాపూర్ లైన్‌మెన్ మహేందర్ రెడ్డి, లైన్ మెన్ శ్రీనివాస్, ఏఎల్ఎం లు విద్యాసాగర్, మల్లం రాజు, రాంబాబు, వెంకటేష్, కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ కోసం కొడుకుల దురాశ

**- కలెక్టర్ ను ఆశ్రయించిన రిటైర్డ్ టీచర్ నారాయణ**

కమలాపూర్, ప్రభాత వార్త:

89 ఏళ్ల రిటైర్డ్ టీచర్ పిల్లల నారాయణ తన సొంత కుమారులు వేధింపులకు, దుర్వినియోగానికి గురైన కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో హృదయ విధారక సంఘటన వెలుగులోకి వచ్చింది. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన 89 ఏళ్ల రిటైర్డ్ టీచర్ అతని పెన్షన్ డబ్బుపై అతని కుమారులు వేధింపులకు గురి చేస్తున్నారని, న్యాయం చేయాలంటూ సోమవారం జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించాడు. నలుగురు కుమారులు ఉండి పింఛను డబ్బుల కోసం తమను ఇబ్బంది పెడుతున్నారని, ఇంటి తాళం వేసి బయటకు గెంటేశారంటూ ఆయన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. తన కుమారులకు తన 16 ఎకరాల భూమిని సమానంగా పంపిణీ చేసినప్పటికి, నారాయణ తన పెన్షన్ కోసం అతన్ని ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నాడు. ఇది అతని భార్య మరణించిన తరువాత అతని జీవనోపాధికి ఏకైక సాధనం అని అన్నాడు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసిన నారాయణకు నలుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఒక కొడుకు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి, రెండవ అతను వ్యవసాయం చేస్తుంటాడు. మూడవ వాడు ప్రైవేట్ ఉపాధ్యాయుడు, మరొకరు పోలీసు అధికారి, మంచి కుటుంబ నేపథ్యం ఉన్నప్పటికి నారాయణ కుమారులు అతని పెన్షన్ కోసం అతను భరించిన వేధింపులకు తన కుమారుల నుండి న్యాయం రక్షణ కల్పించాలని కోరారు. అతను తన పేరు మీద ఉన్న రెండు ఎకరాల వ్యవసాయ భూమి 4 గుంటల ఇంటి భూమిని తన కుమారులకు వదిలివేయకుండా అనాథాశ్రమానికి దానం చేయాలనే కోరికను వ్యక్తం చేశాడు.

## రైతుల పంట పొలాల సందర్శన

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలంలోని మర్లపేట గ్రామంలోని రైతులు సాగు చేస్తున్న వరి పంట పొలాలను పరిశీలించి జిల్లా ఏరువాక కేంద్రం (డాట్ సెంటర్), కరీంనగర్ శాస్త్రవేత్తలు, మండల వ్యవసాయ అధికారిని రైతులకు తగు సూచనలు చేశారు. యాసంగి వరిలో కాండం తొలిచే పురుగు, అగ్గి తెగులు లక్షణాలను గమనించారు. వరి పంటలో ఆశించే కాండం తొలిచే పురుగు నివారణకు 60 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందుని లేదా 400 గ్రాముల కార్టప్ హైడ్రో క్లోరైడ్ మందుని లేదా 120 మి.లీ. ఐసోసైక్లోసీరమ్ మందుని ఒక ఎకరా పొలానికి పిచికారి చేయాలని అన్నారు. అలాగే అగ్గి తెగులు సోకిన పంట పొలాల్లో తాత్కాలికంగా యూరియా వేయడం ఆపివేయాలని, తరువాత ఈ తెగులు నివారణకు ఐసోప్రోతయోలిన్ 300 మి.లీ. మందును ఎకరాకు పిచికారి చేయాలని అన్నారు. ఈ క్షేత్ర సందర్శనలో జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కో ఆర్డినేటర్ డా.కె మదన్ మోహన్ రెడ్డి, శాస్త్రవేత్త డా.ఎం. రాజేంద్ర ప్రసాద్, మండల వ్యవసాయ అధికారిని ప్రణీత, రైతులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ప్రాంతం హాకీకి ముఖ్యమైన ప్రాంతం

**- సర్దార్ సురేందర్ సింగ్**

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ ప్రాంతం హాకీ కి ముఖ్యమైన ప్రాంతమని, హాకీ అంటే హుజురాబాద్, హుజురాబాద్ అంటే హాకీ అన్న పేరు వచ్చిందని హాకీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సర్దార్ సురేందర్ సింగ్ అన్నారు. ఈనెల 16 నుండి హుజురాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ హాకీ క్రీడోత్సవాలలో సమర్ధవంతంగా నిర్వహించాలని అన్నారు. మంగళవారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి హాకీ క్రీడల ఏర్పాట్లను ఆయన సందర్శించి పరిశీలించారు. హాకీ క్రీడోత్సవాల సందర్భంగా క్రీడాకారుల కోసం చేస్తున్న ఏర్పాట్లను ఆయన హాకి క్లబ్ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ ప్రాంతంలోని క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో హాకీ ఆడి అనేక పథకాలు సాధించారని అన్నారు. హుజురాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో క్రీడాకారులు మంచి ప్రతిభను చూపి జిల్లాకు పేరు తేవాలని ఆయన అన్నారు. అనంతరం హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలకు హాకీ క్లబ్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 16, 17, 18 తేదీలలో జరిగే ఈ పోటీలకు క్రీడాకారులకు అన్ని వసతులు అందరి సహకారంతో కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాకీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, శాశ్వత అధ్యక్షులు తోట రాజేంద్ర ప్రసాద్, హాకీ క్లబ్ ఉపాధ్యక్షులు భూసారపు శంకర్, ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర్, సీనియర్ క్రీడాకారులు గుడ్డెలుగుల సమ్మయ్య, చింత శ్రీనివాస్, తిరుపతి, తిరునగరి శ్రీనివాస్, వినయ్, రోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్

తంగళ్ళపల్లి, మార్చి 11, ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షులు నక్క రవి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు కేటిఆర్ గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులను బిఆర్ఎస్ నేతలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా విద్యార్థులకు ప్యాడులు, పెన్నులను అందజేసిన కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, మాజీ సర్పంచ్ గణప శివజ్యోతి, మాజీ ఎంపీటీసీ బుస్స స్వప్న లింగం, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గణప మదన్ మోహన్ రెడ్డి , బుస్స లింగం, రాగిపెల్లి కిష్టారెడ్డి, బండి భాస్కర్, నెబూరి నవీన్, పెద్ది రాజు, టీచర్స్ వాసుదేవరావు , సజ్జనం శ్రీనివాస్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# 6 నెలల్లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం

**కాంగ్రెస్ ప్రభుత్వం, సింగరేణి సహకారంతో అభివృద్ధి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 ద్వారా క్వార్టర్స్ తొలగించి ఆ స్థానంలో సుమారు 15 కోట్ల రూపాయలతో చేపడుతున్న నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం 6 నెలల కాల వ్యవధిలో పూర్తి చేస్తామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గోదావరిఖని లక్ష్మి మ్నగర్‌లో సింగరేణికి సంబంధించిన 15 కోట్ల నిధులతో చేపడుతున్న షాపింగ్ కాంప్లెక్స్ పనులను ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం, సింగరేణి సహకారంతో అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. అన్ని సౌకార్యాలతో 15 కోట్ల రూపాయల నిధులతో షాపింగ్ కాంప్లెక్స్



నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దీంతో గోదావరిఖని రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని తెలిపారు. షాపింగ్ కాంప్లెక్స్ సంబంధించి ఇప్పటికే డ్కిజెన్ పూర్తి చేశామని, ఇందుకు ప్రజలు, వ్యాపారులు సహకరించాలన్నారు. ఇవే కాకుండా 23 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్స్ కాలనీ నుండి గోదావరిఖని వరకు చేపడుతామని తెలిపారు. అదే విధంగా అభివృద్ధి పై దృష్టి సారిస్తూ నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిధులు విడుదల అయ్యాయని, దీని ద్వారా కార్పొరేట్!! స్థాయి ఉచిత విద్య అందుతుందని తెలిపారు. ఇవే కాకుండా 45 వేల కోట్లతో పవర్ ప్రాజెక్ట్, మేడిపల్లిలో 400 కోట్లతో పంప్ స్టోరేజీ సోలార్ పవర్ ప్రాజెక్ట్ సింగరేణి ద్వారా త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కలతో కలిసి వారి సలహాలతో రామగుండం నగరాన్ని పునర్ నిర్మిస్తున్నామని అన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడ ఎవరిని ఇబ్బందులు పెట్టడం లేదని అన్నారు. అంతే కాకుండా అర్హత కలిగిన స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. సింగరేణి స్థలాలను ఆక్రమించుకున్న వారి నుంచి భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మనాలీ ఠాకూర్, తాజా మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, పొలసాని శ్రీనివాస్, అధికారులు డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, ఆంజనేయులు, ఆంజనేయ ప్రసాద్, వర ప్రసాద్, హనుమంత రావు, దుర్గా ప్రసాద్ తదితరులున్నారు.

# రెండో రోజు విధులు బహిష్కరించిన న్యాయవాదులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్‌పై తప్పుడు కేసు నమోదు చేశారని, న్యాయవాదులను దూషించిన వ్యక్తులపై వెంటనే చర్య తీసుకోవాలని, న్యాయవాదుల పరిరక్షణ చట్టం అమలు చేయాలని గోదావరిఖని న్యాయవాదులు రెండో రోజు మంగళవారం విధులు బహిష్కరించారు. విధులు బహిష్కరించటంతో 3 మున్సిఫ్ కోర్టులు, అదనపు జిల్లా న్యాయస్థానం, సీనియర్ సివిల్ జడ్జి కోర్టులలో విధులు నిలిచి పోయినట్లు తెలిపారు. అనంతరం మున్సిఫ్ కోర్ట్ ఎదుట న్యాయవాదులు నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ



సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల పరిరక్షణ చట్టం అమల్లోకి తీసుక రావాలని, ఈ నెల 8న బార్ అసోసియేషన్ అధ్యక్షులైన తౌటం సతీష్‌పై తప్పుడు కేసు నమోదు చేయటంతోపాటు, న్యాయవాదులపై కోర్ట్ ప్రాంగణంలో దూషించిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, ప్రధాన కార్య దర్శి జవ్వాజి శ్రీనివాస్, నాయకులు గోసిక ప్రకాష్, రామ టెంకి శ్రీనివాస్, పులిపాక ప్రవీణ్, మహేందర్, భాను కృష్ణ, వరలక్ష్మి ్మ, సంతోష్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు చందాల శైలజ, సంజయ్ కుమార్, దుండే మల్లేష్, ఎరుకల ప్రదీప్, సిరిమల్ల అవినాష్, అనిల్, గోలి తిరుపతి రావు, ఆసంపల్లి రవీందర్, షానవాజ్ ఖాన్, పెట్టెం వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## 14వ డివిజన్‌లో సోలార్ లెట్ల ఏర్పాటు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ లక్ష్మి ్మపురం, ఎల్కలపల్లి గేట్ ప్రాంతంలో ఎన్టీపీసీ సిఎస్ఆర్ సిడి ద్వారా 18 సోలార్ లైట్లు మంజూరు చేసింది. కరెంటు తీగలు లేని ఏరియా, వీధి దీపాలు లేని ప్రాంత్కాలైన లక్ష్మీ ్మపురం చెరువు కట్ట ప్రాంతంతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణ, శ్మశాన వాటిక, బీరన్న గుడి, గొల్లవాడ మూల మలుపు, పోచమ్మ గుడి, ఎస్సీ కాలనీ, రైల్వే ట్రాక్ బ్రిడ్జి ప్రాంతంతో పాటు మరికొన్ని ప్రదేశాలల్లో ఈ సోలార్ లైట్లను మంగళవారం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ నాయకులు కందుల సతీష్ సోలార్ లైట్ల ఏర్పాటు పనులను పర్యవేక్షి ంచారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఎన్టీపీసీ సిఎస్ఆర్ సిడి ద్వారా లైట్లు మంజూరు చేయించడం పట్ల ప్రజల పక్షాన ప్రత్యేక కృజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నూరి శంకర్, ముత్యాల రాయమల్లు, కొలిపాక రవి, చిలుముల శ్రీనివాస్ తదితరులున్నారు.

## క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

మహిళల కోసం కాలనీలోని శ్రీ సత్యసాయి సేవా సమితి మందిరం ఆవరణలో క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర శ్రీ సత్యసాయి సేవా సంస్థలోని మహిళా విభాగం ద్వారా శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా క్యాన్సర్ డిటెక్షన్ ఫ్రోగ్రాంను హైదారాబాద్‌కు చెందిన ఎంఎన్‌జె క్యాన్సర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో కన్వీనర్ నూక రమేష్ ఆధ్వర్యంలో చేపట్టారు. 108 మంది మహిళలు వైద్య శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూక రమేష్ మాట్లాడుతూ క్యాన్సర్ నేటితరం మహిళల్ని భయపెట్టే వ్యాధుల్లో ఒకటని, క్యాన్సర్ రహిత సమాజం మనందరి లక్ష ్యమని, క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి, భాస్కర్ రావు, హనుమంతరావు, సుబ్బారావు, రాజేశం, బగ్గాజీ మహేందర్ రెడ్డి,

## ఓసిపి స్టోర్స్‌ను తనిఖీ చేసిన జిఎం స్టోర్స్ కార్పొరేట్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఓసిపి 5 స్టోర్స్‌ను జిఎం స్టోర్స్ కార్పొరేట్ ఎలీషా మంగళవారం తనిఖీ చేశారు. స్టోర్స్‌లో ఉన్న ఇన్వెంటరీ తగ్గించాలని, నాన్ మూవింగ్ ఐటమ్స్ రిటర్న్ చేయాలని, లేకపోతే వేరే ఏరియాకు ప్రొవైడ్ చేయాలని సూచనలను చేశారు. అనంతరం ప్రాజెక్ట్‌ను వ్యూ పాయింట్ ద్వారా సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ డివి రావు, ఓసి3 స్టోర్స్ ఇన్‌ఛార్జి డేవిడ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రమేష్, ప్రాజెక్ట్ మెనేజర్ డి.రమేష్, సేఫ్టీ ఆఫీసర్ పి.శ్రీనివాస్, ఎస్ఈ శైలేందర్, డివై ఎస్‌సి మహేష్ పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు 96.45 శాతం హాజరు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో మంగళవారం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం సంవత్సరం పరీక్షకు 96.45 శాతం విద్యార్థులు హాజరు కావడం జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన మంగళవారం తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం మ్యాథ్స్ 1, బాటనీ, పొలిటికల్ సైన్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఈ పరీక్షకు 5845 మంది హాజరు కావాల్సి ఉండగా, 5638 మంది హాజరు కాగా, 207 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, 96.45 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

# పెద్దపల్లి వార్త

## రామగుండం ఎక్సైజ్ సిఐకి వినతి



గోదావరిఖని, ప్రభాతవార్త.

నిబంధనలు పాటించని వైన్ షాపులపైన చర్యలు తీసుకోవాలని, బెల్టు షాపులకు మధ్యల సప్లై చేస్తున్న వైన్‌షాపులపైన, గ్రామాలలో, పట్టణాలలో బెల్ట్ షాపులు నడుపుతున్న వారిపైన వెంటనే విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని రామగుండం ఎక్సైజ్ సిఐ మంగమ్మకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన మద్యం పాలసీలు మాత్రం మారడం లేదన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకులు కోడిపుంజుల లక్ష్మి ్మ, జిల్లా అధ్యక్షురాలు మార్త రాధ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా నాయకులు ఆడేపు శంకర్, గొల్లపల్లి చంద్రయ్య, గూడూరు వైకుంఠం, తూళ్ళ శంకర్ తదితరులున్నారు.

## రామగుండం నూతన సిపిని కలిసిన బిజెపి నేతలు



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రామగుండం నూతన పోలీస్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝ్రాని రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి, బిజెపి నాయకులు మంగళవారం కలిశారు. సిపికి పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించి, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం ప్రాంత అభివృద్ధికి, శాంతి భద్రతల పరిరక్షణకు సంపూర్ణ సహకారం అందిస్తామని, నగరంలో ప్రజా సమస్యల పరిష్కారంలో బిజెపి పూర్తి సహకారం అందిస్తుందని సంధ్యారాణి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గాండ్ల ధర్మపురి, తోట కుమారస్వామి, మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, గుండబోయిన భూమయ్య, కోడూరి రమేష్, సిలువేరు అంజి తదితరులున్నారు.

## బ్రెయిన్ ఆపరేషన్‌కు ఎల్‌ఓసి మంజూరు

గోదావరిఖని, ప్రభాతవార్త.



అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామానికి చెందిన నిరుపేద మహిళ నంది లావణ్య గత కొంత కాలంగా బ్రెయిన్‌కు సంబంధించిన వ్యాధితో బాధ పడుతూ చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చేరింది. లావణ్య ఆపరేషన్ కోసం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ద్వారా సిఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా 4లక్షల రూపాయల ఎల్‌ఓసి మంజూరు అయ్యింది. నిమ్స్ ఆసుపత్రి వద్ద బాధితురాలు లావణ్య కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు గాదె సుధాకర్, ఉరుమెట్ల రాజలింగం, బరుపటి తిరుపతి, ఉప్పులేటి పోచయ్యలు ఈ ఎల్‌ఓసిని అందజేశారు. ఆపరేషన్‌కు అయ్యే ఖర్చులను భరించే ఆర్థిక స్థోమత లేని స్థితిలో సిఎంఆర్‌ఎఫ్ ద్వారా చెక్కు మంజూరు చేయించిన ం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కాలువలో పడి మృతి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.





మల్కాపూర్ శివారులోని మురుగునీటి కాలువ పడి గ్రామానికి చెందిన మానాల వెంకటేష్ (47) మంగళవారం మృతి చెందాడు. పని కోసం స్కూటీపై వెళ్తున్న వెంకటేష్ ప్రమాదవశాత్తు స్కూటీతో సహా కాలువలో పడిపోయి చనిపోయాడు. మృతుని భార్య మానాల స్వప్న వచ్చిన ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ ఎస్ఐ రమేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలను అందించాలి

### మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తాళ్ల వెంకన్న

చొప్పదండి ప్రభాతవార్త,

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలను తక్షణమే మంజూరు చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తాళ్ల వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు ఈ మేరకు ఆయన ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిధులను కేటాయించలేదని అన్నారు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలను అందిస్తే దళిత నిరుద్యోగులు అందరూ ఉపాధి పొందే అవకాశం ఉంటుందని అన్నారు డిగ్రీలు పీజీలు చేసి దళితులు పొట్ట చేతన పట్టుకొని తిరుగుతున్నారని వారి బాధలను వెలిబుచ్చారు 80!! సబ్సిడీపై రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి చదువుకున్న



నిరుద్యోగ యువతకు రుణాలను మంజూరు చేయాలని కోరారు యువతను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ ఇచ్చి సబ్సిడీ రుణాలను కూడా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు రాష్ట్రంలోని దళిత శాసనసభ్యులు అందరూ ముఖ్యమంత్రికి మంత్రులకు వివరించాలని కోరారు తక్షణమే దళితులకు సబ్సిడీ రుణాలను ఇలాంటి పుచి కత్తు లేకుండా కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు కృషి చేయాలని ప్రభుత్వానికి సూచించారు

# త్వరలో మహిళా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

మహిళలకు వ్యాపార అభివృద్ధి, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ అందించేందుకు జిల్లాలో మహిళా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను వీహబ్ సహకారంతో త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.





మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో!!! స్వశక్తి మహిళ సంఘాలకు నిర్వహించిన వ్యాపార అభివృద్ధి శిబిరం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ!!! జిల్లాలో మహిళల వ్యాపార అభివృద్ధి, నైపుణ్య అభివృద్ధి, ఆర్థిక సాధికారతను ప్రోత్సహించేందుకు వీహబ్ సహకారంతో త్వరలో మహిళ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ప్రారంభిస్తామని తెలిపారు. మహిళలు తాము అనుకున్న రంగంలో ఓపికతో ఉంటే విజయాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఒక వ్యాపారం ప్రారంభించిన వెంటనే అధిక లాభాలు రావడం సాధ్యం కాదని, ఒక 6 నెలలు, సంవత్సరం పాటు కష్టతరంగా ఉన్న తట్టుకునే నిలబడినప్పుడే మన వ్యాపారం అభివృద్ధి పొందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీహబ్ సంచాలకులు జహీద్ అక్తర్ షేక్, వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, స్టూడెంట్ ప్రోగ్రామ్ లీడ్ రైజ, ప్రాజెక్టు కోఆర్డినేటర్ సాయిరాం, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మురళి, గోదావరిఖని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఉష,!! విద్యార్థిని విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా ఎమ్మెల్యే

ఓదెల ప్రభాతవార్త.

ఓదెల మండలంలోని ఇందుర్తి కొమిరే గ్రామాలలో ఎస్సీ సబ్ ప్లాంట్ సీసీ రోడ్లు మరియు కింద 30 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి అలాగే ఓదెల మండల కేంద్రంలో డ్రైనేజీల నిర్మాణం కోసం 99 లక్షల రూపాయల నాన్ ప్లాన్ నిధులతో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు ఈ సందర్భంగా ఇందుర్తి , కొమిరే, ఓదెల గ్రామాలకు శంకుస్థాపనకు వచ్చిన ఎమ్మెల్యే విజయ రమణారావుకు ఘన స్వాగతం పలికి వారిని శాల్వాలతో సత్కరించినారు అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసిన అనంతరం ఎమ్మెల్యే విజయ రమణరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామాలలో 10 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని గ్రామాలు ఈ నియోజకవర్గంలో ఎన్నో ఉన్నాయని ఇందుర్తి, కొమురె గ్రామాలలో 30 లక్షల సిసి రోడ్లకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని అలాగే ఓదెల మండల కేంద్రంలో ప్రజల అందరి కోరిక మేరకు రోడ్డు వైండింగ్ చేసేటప్పుడు ప్రజలందరి సహకారంతో ఇండ్లు పెయిన కానీ సహకరించారని సహకరించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఈ డ్రైనేజీ గ్రామ చివరి నుండి కెనాల్ వరకు 99 లక్షల నిధులతో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయని మిగతా రోడ్లు మంజూరుకు సిఫారసు శేషమని అదేవిధంగా జమ్మికుంట కు పోవటానికి రూపు నారాయణపేట వద్ద మానేరు నదిపై బ్రిడ్జి నిర్మాణానికి సర్వే జరుగుతుందని ప్రజలకు జమ్మికుంటకు పోవటానికి ఎంతో దగ్గరగా ఉంటుందని అదేవిధంగా ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం 10 సంవత్సరాలుగా అభివృద్ధి పనులు జరగక అట్లనే ఉందని ఈ నెల రోజు లోపల ఆలయ కమిటీని వేసి ఆలయ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయానికి నూతన భవనానికి శంకుస్థాపన చేశామని ఓదెలలో కోర్టు కావాలని ప్రజల కోరిక మేరకు ఎన్నో ఆటంకాలు ఎదురైనా కానీ కోర్టు ఓదెలకు మంజూరు కావడం జరిగిందని కోర్టు నిర్వహణ ఏర్పాటుకు బిల్డింగు చూశారని కోర్టు బిల్డింగ్ కు స్థలం ఉన్నట్లయితే బిల్డింగ్ నిర్మాణానికి మంజూరు చేస్తామని గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాంట్ కింద 20 లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ కింద పది లక్షల రూపాయల సిసి రోడ్లు మంజూరు అయ్యాయని ఈ పనులు త్వరలో పూర్తి చేసుకుంటామని ఎమ్మెల్యే విజయ రమణరావు అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, చీకట్ల మొండయ్య,మాజీ సర్పంచ్ మహేందర్, కాంట్రాక్టర్లు ప్రదీప్ కుమార్ అజయ్ రావు మాజీ సింగల్ విండో చైర్మన్ గోపు నారాయణరెడ్డి మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి బోడగుంట శంకర్, మాజీ సర్పంచులు పడాల రాజు, కంకణాల భాస్కర్ రెడ్డి, రజినీకాంత్, వీరయ్య, సంపత్ రెడ్డి, గోపతి ఎల్లయ్య గోపతి సదానందం, నాగపూరి రవి,చింతం కుమారస్వామి బోడకుంట రాజన్న వంగ రాయమల్లు గడిగొప్పుల సంతోష్ కొండ్ర లక్ష్మణ్ రాచర్ల రాకేష్ మార్క సతీష్ మీనుగు సంతోష్ గొర్ల శ్రీనివాస్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

చొప్పదండి వార్త



## సమ సమాజ నిర్మాణంలో విద్య కీలక పాత్ర

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం




గంగాధర ప్రభాతవార్త,

సమాజ నిర్మాణంలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కోసం 200 కోట్లు మంజూరు చేయడంతో గంగాధర లోని మైనార్టీ బాలికల పాఠశాలలో కృతజ్ఞత సభ నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు సామాన్యుడిని సమాజంలో గొప్ప వ్యక్తిగా ఎదగాలంటే విద్య తోడ్పడుతుందని అన్నారు తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులందరికీ ప్రపంచ స్థాయి విద్యను అందించాలని సంకల్పం రాష్ట్ర ముఖ్యమంత్రిగా అన్నారు దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్లో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు విద్యార్థులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్వామి వివేకానంద ఏపీజే అబ్దుల్ కలాం లాంటి జీవిత చరిత్రలను ఆకలింపు చేసుకొని సమాజంలో గుర్తింపు పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలో రీజినల్ కోఆర్డినేటర్ సురేష్ మైనార్టీ గురుకులప్రిన్సిపాల్ పలువురునాయకులు పాల్గొన్నారు

## విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం

చొప్పదండి ప్రభాతవార్త,

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మ మార్పులకు శ్రీకారం





చుడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు అన్నారు ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి నియోజకవర్గం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ నిర్మాణం కోసం 200 కోట్ల నిధులను కేటాయించడం అర్హనీయమని వారు పేర్కొన్నారు గత ప్రభుత్వం అద్దె భవనాలలో వసతి గృహాలను గురుకులాలను కొనసాగించారని అన్నారు ఇప్పటికి ఎలాంటిసౌకర్యాల లేకుండా మధ్య విద్యార్థులు విద్యాల భ్యసిస్తున్నారని అన్నారు విద్యార్థులకు పూర్తిస్థాయిలో అన్ని రకాల వసతుల కల్పన ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం 200 కోట్లను మంజూరు చేయడం అర్హనీయమని అన్నారు విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు ప్రతి ఒక్కరూ విద్యావంతులవుతేనే అభివృద్ధి చెందుతామని తెలిపారు బడుగు బలహీన వర్గాల అందరికీ కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలని లక్ష యంతో రాష్ట్ర ప్రభుత్వం దూసుకు వెళ్తుందని అన్నారు చొప్పదండి నియోజకవర్గం నిధులు మంజూరు చేయడం పట్ల రేవంత్ రెడ్డికి చొప్పదండి సత్యం కు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు

# శివ కల్యాణానికి కొనసాగుతున్న ఏర్పాట్లు

**- ఈ నెల 16 నుంచి 20 వరకు ఉత్సవాలు**

**- 12న కామ దహనం, 17న కల్యాణం**

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శివ కల్యాణానికి ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఆలయం ముందు జరిగే శివ కల్యాణానికి యాగశాల ముస్తాబవుతోంది. ఈ నెల 16 నుంచి 20 వరకు జరిగే ఉత్సవాలకు ఆలయ అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. 12వ తేదీన కామ దహనం, 3 రోజుల పాటు దోలోత్సవాలు నిర్వహిస్తారు. 17వ తేదీన జరిగే శివ కల్యాణానికి భక్తులు భారీగా తరలి వచ్చే అవకాశం ఉంది. 19వ తేదీ బుధవారం స్వామి వారి రథోత్సవం జరుపుతారు. శివ కల్యాణ ఉత్సవాలు జరిగే ఐదు రోజులు ఆలయంలో నిత్య కల్యాణం, లింగార్చన, సత్యనారాయణ స్వామి వ్రతాలు, అభిషేకాలు, అన్న పూజలను నిలుపుదల చేయనున్నారు. శివ కల్యాణానికి ఒక రోజు ముందు ఆదివారం రాత్రి 11గంటల వరకు కోడె మొక్కులకు అనుమతిస్తారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జరిగే శివ కల్యాణంకు ప్రత్యేకత ఉంది. దేశంలోని అన్ని శైవ క్షేత్రాలలో మహాశివ రాత్రి రోజున శివుడి కల్యాణం జరుపుతారు. వేములవాడ రాజన్న ఆలయంలో మాత్రం మహాశివరాత్రితర్వాత శివుని కల్యాణం నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ ఉంది. ఆలయంలో వైదిక స్మార్త ఆగమనాన్ని అనుసరించి పూజలు చేస్తుంటారు. మహాశివరాత్రి రోజున శివుడి పుట్టిన రోజుగా భావించడంతో ఆ రోజు కల్యాణం నిర్వహించరు. శివరాత్రి తరువాత కామ దహనం అనంతరం శివ కల్యాణ వేడుకలను నిర్వహిస్తారు. ఆది దేవుడైన శివుడు తపస్సులో ఉంటే సృష్టి జరగదన్న భావనతో దేవతలు ఆయనకు కోరికలు కలగాలని మన్మథ బాణం సంధిస్తారు. శివుడి ఆగ్రహంతో మన్మథుడు భస్మం అవుతాడు. మన్మథ బాణం కోరికలతో శివుడు పార్వతిని పెళ్లి చేసుకుంటాడని శివపురాణంలో ఉన్నట్లుగా అర్చకులు చెబుతున్నారు. కథను అనుసరించే రాజన్న ఆలయంలో శివ కల్యాణ వేడుకలు జరుగు తాయని ఆలయ అర్చకులు పేర్కొంటున్నారు.

# వేములవాడ వార్త

## వెంకటేశ్వర స్వామికి పట్టు వస్త్రాల బహుకరణ

చందుర్తి మార్చి 11 ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో జరుగుతున్న అధ్యాయన బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వామి వారి కళ్యాణం వైభవంగా జరుగుతుండగా స్వామివారికి హైదరాబాదుకు చెందిన కాసర్ల సురేఖ రాజేశ్వర్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు, ప్రతి సంవత్సరం స్వామివారికి సురేఖ రాజేశ్వర్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాల ను సమర్పిస్తున్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొండ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ గడ్డం కరుణాకర్ రెడ్డి, నాయకులు దామోదర్ రెడ్డి, అంజాల శ్రీకాంత్ ఆలయ అర్చకులు శ్రీకాంతచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేసిన విప్**

వేములవాడ, ప్రభాతవార్త.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించడం జరుగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఆర్‌బిఎస్‌కె ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులకు కంటి అద్దాలను పంపిన్న చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, రాష్ట్రంలో ఇప్పటికే 55 ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం కోసం 200 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు సైతం ఇంటర్నేషనల్ స్థాయిలో విద్య అందిసు _న్నామని అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కెజిబివి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు చేపట్టి కంటి సమస్యలు గుర్తించి అద్దాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 338 మంది



విద్యార్థులను గుర్ _ంచి కంటి అద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కెజిబివి, గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల యోగక్షేమాలు చూసుకునే బాధ్యత ప్రభుత్వానిదని, రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు.

## బద్ది పోచమ్మకు బోనమెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్లను ఈవో పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

## పది విద్యార్థులకు పరీక్షా ప్యాడులు పెన్నుల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల వ్యాప్తంగా పదవ తరగతి వార్షిక పరీక్షల రాసే విద్యార్థులకు మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సమకూర్చిన గిఫ్ట్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మంగళవారము పరీక్షా ప్యాడులు పెన్నులు పంపిణీ చేశారు. మండలానికి చెందిన 518 పదవ తరగతి విద్యార్థులకు వీటిని అందజేశారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాపగారి వెంకట స్వామి గౌడ్, సెస్ డైరెక్టర్ గౌరి నేని నారాయణరావు, నాయకులు పెద్దవేని వెంకటి, గోగు లింగం యాదవ్, నాగరాజు గౌడ్, ఎగదండి స్వామి, వహీద్, రెడ్డి మల్ల రాజనర్సులతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం

కొనరావుపేట, ప్రభాతవార్త:



కొనరావుపేట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం నిజామాబాద్ గ్రామంలో గల కార్యాలయంలో మంగళవారం జరిగింది. చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. మార్కెట్ కమిటీలో గల అసంపూర్తిగా ఉన్నటువంటి కాంపౌండ్ వాల్ పూర్తి చేయుట, రెండు గేట్ల నిర్మాణం చేపట్టడం, ఆర్చి నిర్మాణంకు ఈ సమావేశంలో తీర్మాణం చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కార్యదర్శి సత్యనారాయణ, వైస్ చైర్మన్లు తాళ్లపల్లి ప్రభాకర్, ముత్యాల ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్లు మందాల లింబయ్య, మ్యాకల ప్రభాకర్ రెడ్డి, వెంగల వెంకన్న, లత, రాజేందర్, ఇస్లావత్ వల్యా నాయక్, అజీమ్, అప్పాల నాగభూషణం, సానాల మల్లారెడ్డి తదితరులున్నారు.

## యువ చైతన్య దీపం ఫౌండేషన్ మైనారిటీ అధ్యక్షునిగా షేక్ నజీర్, ఇన్‌ఛార్జీగా సయ్యద్ సాబీర్

కొనరావుపేట, ప్రభాతవార్త.



యువ చైతన్య దీపం ఫౌండేషన్ మైనారిటీ అధ్యక్షునిగా షేక్ నజీర్, ఇన్‌ఛార్జీగా సయ్యద్ సాబీర్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఫౌండేషన్ ఫౌండర్, అధ్యక్షుడు శేఖర్ సేనా పతి వారికి నియామకపు ఉత్తర్వులను అందజేశారు. సమాజ సేవలో ముందుండాలని, పేద మైనార్టీ ముస్లిం వర్గాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వారికి సూచించారు.

## ఎక్లాస్‌పూర్ యువకుడికి గ్రూప్ - 2 లో 70వ ర్యాంకు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

సైదాపూర్ మండలం ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన నాగిరెడ్డి కుమారుడు సంతపురి నిఖిల్ రెడ్డి మంగళవారం ప్రకటించిన గ్రూప్ - 2 లో 70 వ ర్యాంకు సాధించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నిఖిల్ రెడ్డి హుజురాబాద్ పట్టణంలోని ట్రెటా హెడ్రాన్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం 10వ తరగతి వరకు, ఇంటర్మీడియట్ హైదరాబాద్ లోని నారాయణ జూనియర్ కళాశాలలో, అలాగే ఇంజనీరింగ్ శ్రీనిధి కళాశాలలో నిఖిల్ పూర్తి చేశాడు. గతంలో గ్రూప్ - 4 పరీక్షలో 7వ ర్యాంకు సాధించి ప్రస్తుతం కరీంనగర్ డిటిఓ కార్యాలయంలో ఉద్యోగం చేస్తున్నాడు. తాజాగా గ్రూప్ - 2లో 70వ ర్యాంకు సాధించడం పట్ల స్థానికుల్లో హర్షం వ్యక్తం అవుతోంది. అతడికి డిప్యూటీ తహశీల్దార్ గా ఉద్యోగం వచ్చే అవకాశం ఉందని తెలుస్తుంది. నిఖిల్ రెడ్డి భవిష్యత్తులో గ్రూప్ - 1 కూడా సాధించాలనే లక్ష్యంతో నిఖిల్ ఉన్నాడు. నిఖిల్ రెడ్డి గ్రూప్ - 2 లో మెరుగైన ర్యాంకు సాధించడం పట్ల అతని కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.



## ఖమ్మంపల్లి నుండి భూపాలపల్లికి డబుల్ రోడ్డుకు రూ .33.70 కోట్లు మంజూరు

**-ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**

మంథని ప్రభాతవార్త:



మంథని డివిజన్ ఖమ్మం పల్లిగ్రామం నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు డబల్ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.33.70 కోట్లు మంజూరు చేసినట్లు ఐటీ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. గతంలో రోడ్డుకు నిధులు మంజూరు కాగా ఫారెస్ట్ క్లియరెన్స్ కు డబ్బులు లేక ఆగిపోయింది . కాగా ప్రభుత్వం నుండి ప్రత్యేకంగా భూపాల్ పల్లి వరకు రోడ్డు కోసం ఫారెస్ట్ క్లియరెన్స్ నిధుల కోసం ప్రత్యేకంగా ఈరోజు జీవో నెంబర్ 113 ద్వారా 33 కోట్ల 70 లక్షలు నిధులను ప్రభుత్వం నుండి మంజూరు చేసినట్లు తెలిపారు. ఖమ్మంపల్లి నుండి భూపాల్ పల్లి వరకు వయా తాడిచర్ల మీదుగా రోడ్డు (భూపాల్ పల్లి జిల్లా కేంద్రానికి తాడిచెర్ల నుండి 42 కిలోమీటర్లు దూరాన్ని ఈ రోడ్డు ద్వారా దాదాపు 18 కిలోమీటర్ల లోపే చేరుకోచ్చు. ఖమ్మం పల్లి నుండి భూపాలపల్లి వరకు డబల్ రోడ్డు మంజూరు చేసిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు మలహర్ రావు మండలంలోని తాడిచెర్ల తో పాటు ముత్తరం మండలంలో ని అన్ని గ్రామాల ప్రజలు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## పొలం బాటలో విద్యుత్ అధికారులు

**100 కే.వి ట్రాన్స్ఫర్ ను ప్రారంభించిన ఎస్.ఈ,డీ.ఈ**

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో మంగళవారం ఎన్.పీ.డీ.సీ ఎల్ విద్యుత్ శాఖ అధికారులు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా ఎస్.ఈ కె. మాధవరావు మంథని డివిజన్ డీ.ఈ వి.ప్రభాకర్ పొలం బాటలో పాల్గొని రైతులతో ముచ్చటించారు. ఓవర్ లోడ్ తగ్గించడానికి ఈ ప్రాంతంలో నూతన వంద కే.వి ట్రాన్స్ఫర్ ను ఎస్.ఈ, డి.ఈ లు కలిసి ప్రారంభించారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి, రైతులకు రక్షణ చర్యలను అధికారులు వివరించారు. ప్రతి రైతు తొందరపడి విద్యుత్ విషయంలో అజాగ్రత్తగా ఉండవద్దని వారు కోరారు. ముఖ్యంగా ఫ్యూజ్ పోయినప్పుడు విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని, స్వతాగా ఫ్యూజ్ వేసుకోవద్దని వారు కోరారు. సర్వీస్ వైర్ కు జాయింట్ ఉండవద్దని కోరారు. నాణ్యతమైన కెపాసిటర్లు ఏర్పరచుకోవాలని కోరారు. పీవీసీ బాక్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. రైతులకు విద్యుత్ సమస్యలపై ఇబ్బందులు ఉంటే తమ ప్రాంతంలోని అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.డి.ఈ కనకయ్య, రామగిరి ఏ.ఈ కే.మహేందర్ రెడ్డి,సబ్ ఇంజనీర్ కే.సతీష్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్ ఏ నాగరాజు, లైన్ మెన్ లు ఏ శ్రీనివాస్, బి శివకుమార్, ఏ.ఎల్.ఎం లు రమేష్, ప్రభాకర్, అన్ మ్యాన్ లు జి చందు లక్ష్మణులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రయోగాత్మకంగా విద్యాబోధన

**- మండల విద్యాధికారి ఎన్.హరిప్రసాద్**

ముత్తారం, ప్రభాతవార్త.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠాలు పూర్తి స్థాయిలో అర్థమయ్యే విధంగా ప్యానల్స్‌తోపాటు ప్రయోగాత్మకంగా ప్రదర్శిస్తూ విద్యా బోధన చేయడం జరుగుతుందని మండల విద్యాధికారి ఎన్.హరిప్రసాద్ అన్నారు. పెద్దపల్లి సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి జడ్పిహెచ్ఎస్, సీతంపేట, ఇప్పలపల్లి గ్రామాల్లోని యుపిఎస్ పాఠశాలల్లో విద్యార్థులకు మంగళవారం ట్వీన్నింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు విజ్ఞాన శాస్త్ర ప్రయోగాలు, పాఠవాల గ్రంథాలయం, ఐఎఫ్‌పి, ప్యానల్స్ ద్వారా బోధన ప్రక్రియలను విద్యార్థులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు సిహెచ్.సునీల్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మల్లయ్య, లక్ష్మణ చారి, ఫిలిప్ తదితరులున్నారు.



## తైక్వాండో ఛాంపియన్ షిప్‌లో కెపిఎస్ విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల టౌన్, ప్రభాత వార్త:



జగిత్యాల లోని శుభమస్తు కన్వెన్షన్ హాల్ జగిత్యాలలో నిర్వహించిన జిల్లా తైక్వాండో ఛాంపియన్షిప్20 25 పోటీలలో కెపిఎస్ విద్యార్థులు సబ్ జూనియర్ కేటగిరీలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్, సిల్వర్ మరియు బ్రౌంజ్ మెడల్ తో పాటు తై క్వాండో ఛాంపియన్షిప్ సర్టిఫికెటును జగిత్యాల్ జిల్లా తైక్వాండో జనరల్ సెక్రెటరీ సంతోష్ మాస్టర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలిపారు. సర్టిఫికెట్, మెడల్ సాధించిన విద్యార్థులను కెపిఎస్ తైక్వాండో మాస్టర్ సంద్రగిరి సంధ్య మరియు అధ్యాపక బృందం అభినందించారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మిగిలున్న సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం దరియాపూర్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో 6వ తరగతికి, 7 నుంచి 10వ తరగతిలో మిగిలున్న సీట్లకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ సంతోష్ కుమార్ కేసరి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశం కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని, ఈ నెల 20 దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరి తేదీ అని తెలిపారు. ఏప్రిల్ 04, 2025న దరఖాస్తు చేసుకున్న వారికి ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు వినియోగించుకోవాలని సూచించారు.

## సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**- మంథని సిఐ రాజు గౌడ్ - కేశనపల్లిలో అవగాహన కార్యక్రమం**

ముత్తారం, ప్రభాతవార్త.

సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మంథని సిఐ రాజు గౌడ్ సూచించారు. ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్య్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు డయల్ 100, రోడ్డు సేఫ్టీ, సైబర్ క్రైమ్స్, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు, సిసి కెమరాల ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంథని సిఐ రాజు గౌడ్ మాట్లాడుతూ సాంకేతికత పెరిగిపోతున్న ప్రస్తుత ఈ రోజుల్లో సెల్ ఫోన్ వాడకం పెరగడం కారణంగా సైబర్ నేరాలు కూడా అదే స్థాయిలో జరుగుతున్నాయని, చాలా మందికి సైబర్ నేరాల పట్ల అవగాహన రాహిత్యంతో రోజుకో కొత్త తరహాలో సైబర్ నేరగాళ్ల మోసాలకు పాల్పడుతున్నారని, ఎప్పటికప్పుడు ప్రజలు అప్‌డేట్ అవుతూ సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుంటేనే సైబర్ నేరాలను నియంత్రించగలమని అన్నారు. అత్యవసర సమయంలో పోలీసుల సహాయం పొందేందుకు డయల్ 100కు కాల్ చేయాలని, దీంతో నిమిషాల వ్యవధిలోనే బ్లూకోల్ట్స్ సిబ్బందికి అక్కడికి చేరుకొని చర్యలు తీసుకుంటారని తెలిపారు. అదేవిధంగా ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని, ఎవరూ కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. మత్తు పదార్థాలకు ప్రతీ ఒక్కరూ దూరంగా ఉండాలని, గంజాయి అక్రమ రవాణాపై ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు అందించాలని సూచించారు. నేరాల నియంత్రణకు గ్రామాల్లో సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులున్నారు.



మంథని వార్త



## సూరయ్యపల్లి గ్రామ నిరుద్యోగులకు ఉపాధి కల్పించండి

**మంత్రికి సోషల్ మీడియా ఇంచార్జ్ కిరణ్ గౌడ్ వినతి**

మంథని ప్రభాతవార్త:



మంథని మండలంలోని సూరయ్య పల్లి గ్రామానికి చెందిన పలువురు నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి చూపెట్ట విధంగా చర్యలు తీసుకోవాలని. జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జీ అరెల్లి కిరణ్ గౌడ్ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ను కోరారు. మంగళవారం సచివాలయంలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. గ్రామం లో ఉన్నత విద్యను అభ్యసించి అనేక సంవత్సరాలుగా ఎలాంటి ఉద్యోగ నియామకాలు, ఉపాధి లేకుండా చాలా మంది నిరుద్యోగులు ఖాళీగా ఉంటున్నారుని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టి కి తీసుకెళ్ళారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు త్వరలోనే వీరందరికీ శిక్షణ ఇచ్చి ఖాళీగా ఉన్న ప్రాంతాలలో నియామకం చేపట్టే దానికి చర్యలు తీసుకుంటామని సానుకూలంగా స్పందించారు. కాగా తమ గ్రామానికి చెందిన నిరుద్యోగుల కు శిక్షణ ఇప్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన మంత్రి శ్రీధర్ బాబు కు అయన కృతజ్ఞతలు తెలిపారు.

## మంథనిలో పూర్వ ఇంటర్ విద్యార్థుల స్వర్ణోత్సవాలు

మంథని ప్రభాతవార్త:



మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 1975 సం లో ఇంటర్మీడియట్ చదువుకున్న బ్యాచ్ విద్యార్థుల స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలని మంథని విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి కోరారు . మంగళ వారం విద్యార్థి యువత కార్యాల యంలో ఏర్పాటు చేసిన స్వర్ణోత్సవ కార్యక్రమ నిర్వాహాలో పాల్గొన్నారు. ఏప్రిల్ 15 వ తేదీన స్వర్ణోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్వర్ణోత్సవాల పోష్టర్లను ఆవిష్కరించారు. ఆనాటి విద్యార్థులు ఈనాటి మిత్రులు అదిక సంఖ్యలో పాల్గొనేలా తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సమావేశంలో సభ్యులు కోరారు. గతంలో ఈబ్యాచ్ మూడున్నర దశబ్దాల అపూర్వ సమ్మేళనం జరిగిన వైభవం గూర్చి వక్తలు ప్రశంషించారు..రెండు వందల ఏబది పైగా చదువుకున్న ఆనాటి విద్యార్థుల సన్నిధి ఈనాటి స్వర్ణోత్సవ ఝరి లో కుటుంబ సభ్యులతో హజరు కావాలని నిర్ణయించారు.విద్యార్థి లోకం నాటి నుండి వర్తమాన దశ వరకు సామాజిక స్రవంతి మేళావించే లా తగు కార్యాక్రమం కార్యాచరణ కు క్యాలెండరు ఈ వారంలో ఆవిస్కరించ నున్నట్లు తెలిపారు.ఇంటర్ 75/25 మంథని పతాక గా రూప కల్పన జరుగుతున్న సమావేశం లో చందుపట్ల సుధాకర్ రెడ్డి, పో రెడ్డి వెంకట్ రెడ్డి, కోమురోజు శ్రీనివాస్,అ్నబటి నర్సింగరావు బోగోజు శ్రీనివాస్ , షరీఫోద్దీన్ నారమల్ల కృష్ణ,తదితరులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి

**ప్రణాళికతో చదివితే పది లో విజయం తథ్యం. విద్యార్థులు ఒత్తిడికి జయించి విజయం సాధించాలి. పది మీ జీవిత లక్ష్యసాధనలో తొలి మెట్టు పది మార్కులే జీవిత కొలమానం కాదు చదువుతో ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు**

ఎండపల్లి,ప్రభాతవార్త:

పదో తరగతి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా జిల్లా విద్యాధికారి సూచనలతో పక్కా ప్రణాళికతో సిద్ధమైంది. అందులో భాగంగా మండలంలో విద్యార్థులకు ఒత్తిడి ఊసే లేకుండా ప్రైవేట్‌కు దీటుగా గట్టి పోటీ ఇచ్చేలా తీర్చిదిద్దుతున్నారు వార్షిక పరీక్షలు ఈ నెల 21 నుండి మొదలు కానున్న ఈ తరుణంలో విద్యార్థుల్లో భయాన్ని తొలగించి, ఆత్మవిశ్వాసాన్ని కలిగించేలా పరీక్షలు సమీపిస్తున్న వేళ ఎక్కువ మార్కులు సాధిం చాలని, మంచి ర్యాంకు రావాలని తల్లిదండ్రులు. పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్నాయి. ప్రభుత్వం కూడా వార్షిక పరీక్షల్లో ఈ సారి గ్రేడింగ్ విధానం ఎత్తివేసి మార్కుల విధానం తెచ్చింది, ఈ తరుణంలో ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సి ంది. పది మార్కులే జీవితం కాదన్న సత్యాన్ని అంతా గ్రహించాలి. ఇంకా 9.రోజులు సమయం ఉందని, ఒత్తిడికి లోను కావద్దని, పక్కా ప్రణాళికతో చదివితే మంచి మార్కులు, ర్యాంకు లు సాధించే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. నిత్యం పాఠశాలలో రాసే పరీక్షల వంటివే, అనినిలకడగా ఉండాలి. సమయం తక్కువ ,చడవలసింది కొండంత ఉందని తలుచుకుని అనవసరంగా గందగోళానికి గురి కావద్దు. సబ్జెక్టు నిపుణులను సంప్రదించి ముఖ్యమైన అంశాలను ప్రణాళిక ప్రకారం చదువుకోవడం, పునశ్చరణ చేసుకోవడం ముఖ్యం, గంటల తరబడి చదవడం కాదు, గంట పాటు చదివి, దానిని కాగితంపై రాస్తూ సాధన చేయాలి, పదో తరగతి ప్రత్యేక తరగతుల్లో విద్యార్థులు ఆరోగ్యం విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. సమయానికి ఆహారం తీసుకోవాలి, పండ్లు ఎక్కువగా తినాలి. పరీక్ష వేళ



ఒత్తిడికి గురికాకుండా తగిన నిద్ర అవసరం. అన్ని సబ్జెక్టులకు సమయాన్ని కేటాయించి, కష్టమైన సబ్జెక్టుని ఇష్టంగా చదువుకోవాలి. మీ తోటి విద్యార్థులతో బృందపఠనం అవసరం., సబ్జెక్టు పై అనుమానాలను ఉపాధ్యాయులతో చర్చించి నివృత్తి చేసుకోవాలి.

**-సబ్బ సిరివెన్నెల, విద్యార్థిని పదవ తరగతి**



పదవ తరగతినేను పదవ తరగతిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎండపల్లి లో చదువుతున్నాను, మా తరగతిలో అన్ని సబ్జెక్టులు రివిజన్ పూర్తి చేసుకొని, ప్రస్తుతానికి ప్రీ ఫైనల్ పరీక్షలు జరుగుతున్నాయి, ఇదివరకే అన్ని సబ్జెక్టులు రివిజన్ పూర్తి చేసాము, సబ్జెక్టు పై ఏ సందేహం ఉపాధ్యాయులు సబ్జెక్టు పై ఉండే అనుమానాలను అడిగిన వెంటనే నివృత్తి చేస్తున్నారు, రాబోయే వార్షిక పరీక్షలకు సిద్ధంగా ఉన్నాము, నేను 600 మార్కులకు గాను 580 పైగా మార్కులు సాధిస్తానని నమ్మకముంది నా యొక్క లక్ష్యం ఐఏఎస్ కావడం

నేను ఎండపల్లి పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాను, ఇప్పటివరకు జరిగిన అన్ని పరీక్షల్లో బాగా రాసాననే నమ్మకం కలిగింది, ఏదైనా సబ్జెక్టు పరంగా అనుమా నాలను నివృత్తి చేసుకునే సందర్భంలో వెంటనే ఉపాధ్యాయులు, తగు సలహాలు ఇస్తున్నారు, సబ్జెక్టు పై ఉండే అనుమానాలను నివృత్తి చేస్తున్నారు, వార్షిక పరీక్షలకు రాయడానికి సంసిద్ధంగా ఉన్నాము, నేను వార్షిక పరీక్షల్లో 600 మార్కులకు గాను 570 కి పైగా మార్కులు తెచ్చుకుంటానని నమ్మకం ఉంది, నాకు చిన్నప్పటినుండి సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కావాలనే కోరిక

**-ఎలిగేటి అభిరామ్,**
**విద్యార్థి పదవ తరగతి**

**ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులను సంసిద్ధం చేస్తున్నాం**

**-ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్**



ప్రస్తుతం రాబోయే పదవ తరగతి పరీక్షలకు అన్ని సబ్జెక్టులలో సబ్జెక్టు ఉపాధ్యాయుల చేత ప్రత్యేక తరగతులు నిర్వహించి, విద్యార్థులు, అలసిపోకుండా అల్పాహారం అందించి వార్షిక పరీక్షలకు సంసిద్ధం చేస్తున్నాం, లాంగ్వేజీలలో పట్టు సాధిస్తూనే, ఆప్షనల్ సబ్జెక్టులో ఎక్కువగా కృషి చేయడానికి, పట్టు సాధించడానికి సబ్జెక్టు వారిగా ప్రత్యేక పరీక్షలు నిర్వహించి విద్యార్థులను సంసిద్ధం చేస్తున్నాం, ఈ సంవత్సరం వార్షిక పరీక్షల్లో మార్కుల విధానం ప్రవేశపెట్ట బోతున్నారు, కాబట్టి ఒక్కో మార్కు అత్యంత విలువైనదని, ఆ దిశగా విద్యార్థులను సంసిద్ధం చేస్తున్నాం, మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నాం

**ఒత్తిడికి లోనుకావొద్దు**

**-మండల విద్యాధికారి రామ చంద్రం**



పదో తరగతి పరీక్షలు రాసే విద్యా ర్థులు ఒత్తిడికి లోనుకా వొద్దని మండల విద్యా శాఖ అధికారి రామ చంద్రం తెలి పారు. మండలంలో పరీక్షలు ప్రశాంత వాతావ రణంలో నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 7, ప్రభుత్వ, 1,ప్రైవేట్ పాఠశాలల్లో 214 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.




## అంగరంగ వైభవంగా శ్రీ వేణు గోపాల స్వామి బ్రహ్మోత్సవాలు

ఎండపల్లి ప్రభాతవార్త:



జిల్లాలో ప్రసిద్ధిగాంచిన మండలంలోని గుల్లకోట శ్రీ వేణు గోపాల స్వామి ఆలయం బ్రహ్మోత్స వాలకు ముస్తాబైంది. భక్తుల కొంగుబంగారంగా నిలిచిన ఆలయంలో ప్రతీయేటా రోజులపాటు బ్రహ్మోత్స వాలు కన్నుల పండుగ గా నిర్వహిస్తారు,.ఈ నేపథ్యంలో నిర్వాహకులు ఆలయ కమిటీ ఛైర్మన్ పాలక మండలి సభ్యులు ,భక్తులకు విశాల ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 11 నుంచి 15 వరకు బ్రహ్మోత్స వాలు కొనసాగుతాయి. దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ ఆలయంలో నిత్యపూజలు కొనసాగుతాయి. దశాబ్దాల కాలంగా ఆలయ నిర్వాహకులు దాతల సహకారంతో దేవాలయాన్ని అభివృద్ధిపరిచి ఆధునీకరించి భక్తులకు విశాల వసతులు ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్స వాల వివరాలను కర పత్రం ఆవిష్కరిస్తూ,ఆలయ ఛైర్మన్ సాన మారుతి పాలక మండలి సభ్యులు వివరించారు. అంగరంగ వైభవంగా ఆబాల గోపాలుని బ్రహ్మోత్స వాలు జరుగుతాయని ,11 న ,స్వామి వారి తిరుకల్యాణ మహోత్స వం,15 న ఉదయం పది గంటలకు మధ్యాహ్నం దేవుని సన్నిధిలో కీశాంశా సాన గోపయ్య ,లక్ష్మమ్మ జ్ఞాపకార్థం సాన భాగ్యలక్ష్మి యాదిరెడ్డి వారి చే.అన్న సంతర్పణ కార్యక్రమం ,ఎడ్లబండ్ల పోటీలు, అనంతరం విజేతలకు దాతలచే బహుమతుల ప్రదానోత్స వం ,సాయంత్రం రథోత్స వం కార్యక్రమాలుంటాయని కావున గ్రామ పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఆ వేణుగోపాల స్వామి ఆశీస్సులు కరుణా కటాక్షాలు పొందాలని దేవస్థానం ప్రధాన అర్చకులు ఆరుట్ల రంగాచార్యులు పేర్కొన్నారు.

## కుల దురహంకారులకు కనువిప్పు కలగాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ప్రణయ్ హత్య కేసులో నల్గొండ జిల్లా కోర్టు ఒకరికి ఉరిశిక్ష, మరో ఆరుగురికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పు దురంకారులకు కనువిప్పు కలగాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. న్యాయం గెలిచిందని కోర్టు తీర్పు మాల మహానాడు స్వాగతిస్తున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైశ్య కులానికి సంబంధించిన అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడని పెరుమాళ్ళ ప్రణయ్ అనే మాల కులానికి చెందిన దళిత యువకుడిని అత్యంత కిరాతకంగా కోటి రూపాయల సుపారీ ఇచ్చి అత్యంత దారుణంగా హత్య చేయించారని తెలిపారు. కోర్టు తీర్పు అనంతరం ప్రణయ్ కుటుంబానికి అమృత కి బాలస్వామికి ప్రభుత్వము పూర్తిస్థాయి రక్షణ కల్పించాలన్నారు. నల్లగొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు మిగిలిన చోట్ల హత్యలు చేసిన కుల దురహంకారులకు కనువిప్పు కలిగి, కుల దురహంకారులను పౌర సమాజం ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాలని కోరారు. పోరాటంలో న్యాయం వైపు బాధితుల తరపున నిలబడ్డ న్యాయవాదులు, పోలీసులు, మీడియా, సామాజిక సంఘాలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

**మామిడి చెట్లను నాశనం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

-- బండి సారయ్యా అనే రైతు ఆవేదన

కమలాపూర్, ప్రభాత వార్త:

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలో హృదయ స్పందన సంఘటన జరిగింది. బండి సారయ్యా అనే రైతు గత రెండు సంవత్సరాల క్రితం మామిడి చెట్లను కొనుగోలు చేసి పొలం చుట్టూ 51 మామిడి చెట్లు పెంచుతున్నాడు. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తన మామిడి చెట్లను పూర్తిగా నాశనం చేశారు. మంగళవారం ఉదయం తన చెట్లను నాశనం చేయడాన్ని సారయ్యా గుర్తించాడు. ఈ సందర్భంగా రైతు బండి సారయ్యా మాట్లాడుతూ మంగళవారం ఉదయం పొలం వద్దకు వచ్చి చూసేసరికి చెట్లన్నీ కోసి పడేసి ఉండడాన్ని గమనించి కన్నీరు..

## ఎండుతున్న వరి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలములోని పెద్దలింగాపూర్ గ్రామములో నీరు లేక ఎండుతున్న వరి పంటను వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంటలను పరిశీలించామన్నారు. గ్రామానికి చెందిన గాదె మధు వేసిన వరి పంట నీటి ఇబ్బందితో ఎండిపోతున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. గ్రామములో ఇప్పటి వరకు దాదాపు 50 ఎకరాల్లో వరి పంట ఎండిపోయే అవకాశం ఉందని, జిల్లా అధికారులకు సూచించామని పేర్కొన్నారు . భూ గర్భ జలాలు అడుగంటడముతో పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు . కాగా అదే గ్రామానికి చెందిన గాదె మహేష్, మహానంద్, పయ్యావుల శ్రీనివాస్, ఎద్దు రాజు వేసిన వరి పంటలు కూడా సాగు నీటి ఎద్దడి వల్ల ఎండిపోయే అవకాశం ఉందని రైతులు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జ్యోతి ,బాధిత రైతులు ఉన్నారు.

## అన్నదానం కోసం భక్తుల సాయం అభినందనీయం

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి ప్రభాతవార్త:



బ్రహ్మోత్స వాల్లో భాగంగా ధర్మపురి క్షేత్రానికి తరలివచ్చే భక్తులకు అన్నదాన కోసం దాతలు అందిస్తున్న సాయం అభినందనీయమని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్స వాలకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు స్థానిక వర్తకులు, వ్యాపారులు, ఇతర దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మంగళవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్స వాలలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే లక్ష్మణ్ కుమార్ కలెక్టర్ సత్యప్రసాద్ భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అంతకు ముందు శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయాన్ని దర్శించుకుని స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, తహశీల్దార్ కృష్ణ చైతన్య, ఎంపీడీవో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే రైతు ప్రభుత్వాలు..రైతుల గోసలు మాత్రం తీర్చరు

**పసుపు పంటకు రూ.15 వేలు మద్దతు ధర కోసం కదం తొక్కిన రైతులు - జగిత్యాల జిల్లా మెట్‌పల్లి లో జిల్లా రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో రైతుల ధర్నా**

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:**





కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు ఎన్నికల వేళ రైతు సంక్షేమానికి కృషి చేస్తామని ప్రగల్భాలు పలికి,తీరా గద్దెనెక్కిన తర్వాత రైతు గోసలు మాత్రం తీర్చరని జగిత్యాల జిల్లా రైతు ఐక్యవేదిక నాయకులు అన్నారు.జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో జిల్లా రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం రైతులు పసుపు పంటకు రూ.15 వేలు, తదితర డిమాండ్లతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ..ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలలో ప్రధాన పంట పచ్చ బంగారం లా బావించే పసుపు ధర రోజురోజుకి దిగజారుతూ ,పండించే రైతులకు పెట్టుబడులు రానటువంటి పరిస్థితుల్లో ఎన్నో ఏండ్లుగా పసుపు బోర్డ్, మద్దతు ధర కోసం పోరాటం చేస్తున్న రైతులు పసుపు బోర్డ్ సాధించుకున్నా, బహిరంగ మార్కెట్ లో దిగజారుతున్న పసుపు ధరలతో దిగాలుగా ఉన్న రైతు మరోసారి రోడ్డెక్కి నిరసన తెలుపవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.పసుపు పంటకు రూ.15 వేలు మద్దతు ధర ప్రకటించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం తో దిగివచ్చి రైతులను ఆదుకోవాలని.. రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో మెట్ పెల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుండి వేలాది మంది రైతులు ర్యాలీ గా పాత బస్టాండ్ చౌరస్తా చేరుకొని నిరసన,ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా పసుపు రైతుల కోసం పోరాటం చేసిన కీశే ముత్యాల మనోహర్ రెడ్డి మరణించగా.. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఒక నిమిషం మోనం పాటించారు. అనంతరం రైతు నాయకులు మాట్లాడుతూ రైతుల పేరు చెప్పుకుని ఓట్లు వేయించుకుని ప్రభుత్వాలు గద్దెనెక్కి ,మావి రైతుల ప్రభుత్వాలు అని చెప్పుకుంటూ రైతులు పండించే పంటలకు మద్దతు ధరలు దక్కనప్పుడు మొకం చాటేస్తున్నారని, ప్రస్తుతం పసుపుకు మద్దతు ధర సంగతి దేవుడెరుగు, మార్కెట్ లో పసుపు కొనడానికి వ్యాపారులు ముందుకి రాక నిజమాబాద్ వంటి మార్కెట్ లలో రైతులు రోడ్డెక్కిన పరిస్థితి నెలకొందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పసుపు రైతులని ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం పసుపు పంటను మద్దతు ధరల పంటల జాబితా లో చేర్చి, పసుపుకి సైతం మద్దతు ధర ప్రకటించడం, లేదా మద్దతు ధర లేని దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వేన్షన్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలుకు అనుమతి ఇచ్చి, రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పసుపు పంట కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.వ్యవసాయ మార్కెట్ లలో దళారులు సిండికేట్ అయి పసుపు ధరను తగ్గిస్తున్న వారి లైసెన్స్ రద్దు చేయాలని కోరారు.పాత బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై సుమారు గంట కు పైగా రైతులు ధర్నా నిర్వహించగా.. ఆర్డీవో శ్రీనివాస్ రైతుల వద్దకు చేరుకోగా.. ఆర్డీవో కు రైతుల డిమాండ్లను వివరించగా,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో రైతు ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి, రైతు ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు మిట్టపల్లి తిరుపతి రెడ్డి,కర్నె రాజేందర్,రైతు సంఘాల నాయకులు మారు మురళీధర్ రెడ్డి,బందెల మల్లన్న, కొట్టాల మోహన్ రెడ్డి, వేముల కర్ణాకర్ రెడ్డి,చెరుకు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షులు మామిడి నారాయణ రెడ్డి,గడ్డం రాజరెడ్డి, దుద్దుల తిరుపతి, తిపిరెడ్డి జీవన్ రెడ్డి, ఎలిషా, పాపన్న,రైతు సంఘాల పెద్దలు,జిల్లాలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎక్కడా త్రాగు నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



జిల్లాలో ఎక్కడా త్రాగు నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలను!! కట్టుదిట్టంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్!! కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టం కోయ శ్రీ హర్ష త్రాగు నీటి సరఫరా, ఎల్ఆర్ఎస్, ఇందిరమ్మ ఇండ్ల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షి ంచారు. మన జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా త్రాగు నీటి సరఫరా లో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్, ఇబ్బందులు, పెండిరగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, క్లియర్ చేసిన దరఖాస్తుల ఫాలో అప్ తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్!! కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వేసవి కాలంలో నీటి సరఫరా సమస్యలు ఎక్కడ ఉత్పన్నమవుతాయి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల పై నివేదిక ముందుగానే తయారు చేసుకుని సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా వేసవి కాలంలో ప్రతి జన ఆవాసానికి పూర్తి స్థాయిలో త్రాగునీటి సరఫరా జరగాలని, దీనికి అనుబంధంగా ఎక్కడ ఇబ్బందులు రాకుండా ముందుగానే చెక్ చేసి పెట్టుకోవాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఇంట్రాలో లీకేజీ, మరమ్మత్తు వంటి పనులు ఏవైనా ఉంటే వెంటనే చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఏ్కదెనా ఆవాసాలకు గ్రిడ్ వాటర్ అందడం లేదా వంటి వివరాలను మండలాల వారీగా కలెక్టర్ తెలుసుకున్నారు. జిల్లాలో క్రమబద్ధీకరణ పూర్తి కాని ప్లాట్ల రిజిస్ట్రేషన్ జరగకుండా సబ్ రిజిస్టర్ లతో లింక్ చేశామని కలెక్టర్ తెలిపారు. ఎల్ఆర్ఎస్ ఉంటేనే రిజిస్ట్రేషన్ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.!! క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణచందర్ రావు, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పీ సిఈఓ నరేందర్, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మి నృసింహుడి కళ్యాణోత్సవం

**తరలివచ్చిన వేలాదిమంది భక్తులు**

**ధర్మపురి ప్రబతవార్త:**

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టమైన ధర్మపురి శ్రీ లక్ష్మీ ్మ నరసింహుడి కళ్యాణ మహో త్సవ కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి వైభవంగా నిర్వహించారు.స్థానిక బ్రాహ్మణ సంఘ భవనం పక్కన గల శ్రీ మఠానికి చెందిన స్థలంలో నిర్వహించిన ఇట్టి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు తరలి వచ్చారు.సాయంత్రం వేళలో శ్రీ ఉగ్ర , యోగ నరసింహ స్వాముల ఉత్సవమూర్తులను పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం పల్లకిలపై ఆసీనులను చేశారు. తదుపరి మంగళ వాయిద్యాలు, వేదమం త్రోత్సవాలతో కళ్యాణ వేదిక వద్దకు తీసుకు వచ్చారు. వేదికపై లక్ష్మీ ్మ సమేతంగా స్వామివార్ల ఉత్సవ మూర్తులను అసీనులను చేశారు వేదపండితులు, అర్చకులు గోధూళి మూహుర్తున స్వామివార్ల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవస్థానం పక్షాన భక్తుల సౌకర్యం కోసం అన్ని ఏర్పాట్లు నిర్వహించగా, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసు అధికారులు చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ స్వామి వారి కళ్యాణం విజయవంతం చేయడానికి సహకరించిన అధికారులు,నాయకులు , భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ , సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల న్యాయస్థానం అదనపు జడ్జ్ నారాయణ, స్థానిక కోర్టు న్యాయమూర్తి శ్యాం ప్రసాద్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# స్వామి వారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించిన కలెక్టర్ దంపతులు

**ధర్మపురి - ప్రభాతవార్త:**



బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారి కళ్యాణోత్సవ కార్యక్రమం కోసం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సతీసమేతంగా మంగళవారం స్వామివారికి పట్టు వస్త్రాలు ,తలంబ్రాలు అందజేశారు. జిల్లా కలెక్టర్ ఇసుక స్తంభం వద్దకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలతో చేరు కోగా దేవస్థానం పక్షాన అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలోనికి ఆహ్వానించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పట్టు వస్త్రాలు, తలంబ్రాలను స్వామివారికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ , డిఎస్పి రఘుచందర్ , తహసిల్దార్ కృష్ణ చైతన్య, ఎంపీడీవో రవీందర్, ఇంచార్జ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే, కుంగ్ ఫూ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



జాతీయ స్థాయి కుంగ్ ఫూ, కరాటే పోటీలు 2005లో జిల్లా విద్యార్థినులు అద్బుత ప్రదర్శన కనబరిచారని వీరికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జాతీయ స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన పెద్దపల్లి జిల్లా విద్యార్థినులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మార్చ్ 9న పెద్దపల్లి జిల్లాలోని ఎంబీ గార్డెన్స్ లో జరిగిన జాతీయస్థాయి ఓపెన్ కుంగ్ ఫూ !!!!డ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలలో పెద్దపల్లి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు. జాతీయ స్థాయి ఓపెన్ ఛాంపియన్షిప్ 2025 పోటీలలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. వివిధ కేటగిరీలలో 4 బంగారు పతకాలు, 2 వెండి పతకాలు సాధించారని అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని వెన్నంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు మూడు బంగారు పథకాలు, కూనారం పాఠశాల విద్యార్థులకు ఒక బంగారు పతకం, మంగపేట పాఠశాల విద్యార్థులకు రెండు వెండి పథకాలు వచ్చాయని తెలిపారు. జాతీయ స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు. విద్యార్థినులకు కరాటే, కుంగ్ ఫూ, పై శిక్షణ అందించిన మాస్టర్లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే కుంగ్ ఫు మాస్టర్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31 లోపు ఎల్ఆర్ఎస్ చెల్లిస్తే రాయితీ

**-- మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఈనెల 31 లోగా ఎల్ఆర్ఎస్ రుసుమును చెల్లిస్తే ప్రభుత్వం ఇచ్చే రాయితీ వర్తిస్తుందని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కె. సమ్మయ్య అన్నారు. మంగళవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ పై అధికారులతో లే ఔట్ ప్లానర్స్ తో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఈనెల 31 లోగా ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించాలని అన్నారు. గడువులోగా చెల్లించిన వారికి ప్రభుత్వ రాయితీ వర్తిస్తుందని, ఒకవేళ రుసుము చెల్లించిన వారి దరఖాస్తు తిరస్కరణకు గురైతే చెల్లించిన డబ్బులు ఉండి 10 శాతం డబ్బులు తగ్గించి మిగతా డబ్బులు కట్టిన వారి అకౌంట్ లోకి పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, టిపిఓ అశ్విని గాంధీ, వినయ్, ప్లానర్ నలువాల వేణుగోపాల్ పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారులకు సదరం సర్టిఫికెట్లు

## డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్‌గౌడ్

### సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు మందులు పంపిణీ

**ఖమ్మం మార్చి11, ప్రభాత వార్త:**
ఎన్నో ఏళ్ళుగా తలసేమియా, సికెల్ సెల్ చిన్నారులు ఎదురు చూస్తున్న సదరం సర్టిఫికెట్ త్వరలోనే జారీ కానుందని డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ అన్నారు. మంగళవారం ఖమ్మంలోని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయం లో తలసేమియా చిన్నారులకు ఉచిత మందులను పంపిణీ చేసి, సింగిల్ పేరెంట్‌గా ఉండి చిన్నారులను కాపాడుకుంటున్న మహిళలను ఘనంగా సత్కరించారు. సంస్థ ఫౌండర్ ప్రొద్దుటూరి అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ రాజశేఖర్‌గౌడ్ పాల్గొని చిన్నారులకు మందులు అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం 20216 ఏడాదిలో 19 జబ్బులకు సదరం సర్టిఫికెట్ జారీ చేసేదుకు జీవో నెంబర్ 5ను తీసుకొచ్చిందని, ఆ జీవో నాటి నుండి అమలులోకి రాలేదన్నారు. తాజాగా జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ చొరవతో తలసేమియా, సికిల్‌సెల్ జబ్బులకు సదరం సర్టిఫికెట్ జారీ అయేలా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సదరం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన 19 జబ్బుల్లో తలసేమియా, సికిల్‌సెల్ వ్యాధి కూడా ఉందన్నారు. త్వరలోనే జిల్లా కలెక్టర్‌ను కలిసి తలసేమియా, సికిల్‌సెల్ చిన్నారులందరికి ఒకేసారి సర్టిఫికెట్లు జారీ అయేలా కోరదామని అన్నారు. ఈ సర్టిఫికెట్ వస్తే చిన్నారుల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యులు ఈ సర్టిఫికెట్లు కోసం చిన్నారులతో దరఖాస్తులు చేయించాలని సూచించారు. తలసేమియాతో బాధపడుతున్న



చిన్నారులను తల్లిదండ్రులు లేకపోయినా నాయనమ్మలు, అమ్మమ్మలు, తండ్రి లేకపోయినా తల్లి పోషిస్తూ కంటికి రెప్పలా ఉండి కాపాడుకుంటుండడం అభినందనీయమన్నారు. వీరందరికి సంస్థతో పాటు తాము అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డి.నారాయణ మూర్తి, జాబిశెట్టి రేణుక, లక్ష్మీ ప్రదీపా, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీనివాస్, విద్యాక్షేత్ర స్కూల్ కరస్పాండెంట్ భాగ్య, అనురాధ, సంస్థ బాధ్యులు ప్రొద్దుటూరి పావని, ప్రొద్దుటూరి రవిచందర్, ఉదయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలు

ప్రభాతవార్త ఎలిగేడు



ఈ నెల 10 నుండి 14 వరకు గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాస్కర్ రావు తెలిపారు మంగళవారం ఎలిగేడు సుల్తాన్పూర్ నర్సాపూర్ నారాయణ పల్లి గ్రామాల్లో జరుగుతున్న పారిశుద్ధ కార్యక్రమాలను ఎంపీ ఓ తో కలిసి పరిశీలించారు గ్రామాల్లో మంచినీటి నిర్వహణ సిగ్రిగేషన్ షెడ్యూల్ నిర్వహణలపై షెడ్యూల నిర్వహణపై కార్యదర్శులకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ అరీఫూ హుస్సేన్ పంచాయతీ కార్యదర్శులు అంజలి పాపయ్య లలిత పాపయ్య శ్రావణ్ కుమార్ లతోపాటు పారిశుద్ధ కార్మికుల పాల్గొన్నారు

## మహిళలు అన్ని రంగాలలో చైతన్యంతో ముందుకు సాగాలి.

ఓదెల ప్రభాతవార్త.

మహిళలు చైతన్యంతో ముందుకు సాగి అన్ని రంగాల్లో అభివృద్ధి



చెందాలని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ పేర్కొన్నారు ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో వెలుగు జ్యోతి గ్రామైక్య సంఘం ఐకెపి సీసీ మారెళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై రమేష్ మాట్లాడుతూ సమాజంలో మహిళలు ముఖ్యంగా అభివృద్ధి దిశలో సాగుతేనే సమాజం అభివృద్ధి చెందుతుందని, ఈ ప్రాంతంలో మహిళలకు ఎలాంటి సమస్యలు వచ్చినా వారి పరిస్కారానికి వారికి రక్షణగా మేము అండగా ఉంటామని ఎస్సై స్పష్టం చేశారు అలాగే ముఖ్యంగా ఆడపిల్లలను బాగా చదివించాలని చిన్నస్థాయిలోనే చదువు మన్నించి బాల్య వివాహాలు చేయవద్దని, అమ్మాయిలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన తమకు సమాచారం అందిస్తే ఎవరికి తెలియకుండా తాము మీ వద్దకు వచ్చి సమస్య పరిష్కారానికి ముందుకు సాగుతామని ఎలాంటి సందర్భంలోనైనా తమకు నేరుగా ఫోన్ చేయాలని ఆయన సూచించారు. అనంతరం మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి స్థానిక మహిళా సంఘాల ప్రతినిధులను పోలీసు మహిళా సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివోఏ లావణ్య, స్థానిక పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ప్రవళిక, కానిస్టేబుల్ ధనలక్ష్మి ౣ, పోలీసు సిబ్బంది రాజేందర్,రమేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రామాయణ పట్టాభిషేక మహోత్సవంలో ఎమ్మెల్యే

ఓదెల ప్రభాతవార్త.



శ్రీరాముని కాలంలో ధర్మానికి న్యాయానికి ఒక నిబద్ధత కలిగిన చరిత్ర ను ప్రజలకు తెలిసే విధంగా శ్రీ సీతారామచంద్ర స్వామి చిరుతల రామాయణ పట్టాభిషేక మహోత్సవాన్ని ఓదెల మండల కేంద్రంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న చిరుతల రామాయణ పట్టాభిషేకానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు పాల్గొని జ్యోతిని వెలిగించి రామాయణ పట్టాభిషేకాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణరావు ఆనాటి కాలంలో శ్రీరాముని రాజ్యంలో ధర్మాన్ని న్యాయాన్ని తూచా తప్పకుండా నిర్వహించిన శ్రీరాముడు తన రాజ్యంలో సిరి సంపద తోటి ప్రజలంతా సుభిక్షంగా ఉండేవారని చరిత్ర చెబుతుంది రాముని రాజ్యంలో ఏ విధంగా ధర్మాన్ని నడిపించిండో ప్రజలందరికీ తెలిసే విధంగా మరుగున పడుతున్న కలలను కాపాడుతున్న కళాబృందం కు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ అదేవిధంగా మన చిన్ననాటి రోజులలో ఎన్నో కథల ద్వారా వినే వారం అదేవిధంగా రామాయణ పట్టాభిషేకం ద్వారా ప్రజలకు రాముని రాజ్యంలో శ్రీరాముడు సీతా లక్ష్మణుడు ఆంజనేయుడు రావణాసురుడు మొదలగు పాత్రల ద్వారా ప్రజలు శ్రీరాముని పట్టాభిషేకంలో తిలకించి ఆనందంలో ఉంటారని యువకులు చిన్న పిల్లలు రామాయణాన్ని తిలకించాలన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య బోడకుంట రామచంద్రం అల్లం సతీష్ తీర్థాల వీరయ్య రాచర్ల రాకేష్ మీనుగు సంతోష్ గోలి చంద్రమోళి ఏంబాడీ మల్లేష్ రాచర్ల ఓదెలు గడిగొప్పుల సంతోష్ బండారి కుమార్ గడి గోప్పుల నరేష్ చిరుతల రామాయణం పంతులు చిరుతల రామాయణ పట్టాభిషేకం నిర్వాహకులు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూతన అధ్యక్షునికి ఘన సన్మానం

ఓదెల ప్రభాతవార్త.



ఓదెల మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా సంఘం అధ్యక్షులుగా గోలి చంద్రమోళి ఎన్నిక అయ్యారు మంగళవారం అంబేద్కర్ సెంటర్ వద్ద మున్నూరు కాపు సంగం అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన గోలి చంద్రమోళి ని శాలువా కప్పి ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడి గొప్పుల సంతోష్ ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ లు డాక్టర్ కే సతీష్ చింతం మొగిలి అప్పని తిరుపతి బోగే కనుకయ్య గోపతి నరేష్ గడ్డం సురేష్ పిట్టల రాకేష్ తదితరులు పాల్గొన్నారు



## చెస్ పోటీలో సర్వజ్ఞ విద్యార్థుల సత్తా

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 11, ప్రభాతవార్త:**
ఖమ్మం వీడివోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాల లో జరిగిన చెస్ పోటీలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా సర్వజ్ఞ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. సర్వజ్ఞ స్కూల్ బాలబాలికలు వివిధ వయస్సుల విభాగాలలో పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన చేసి పలు బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు ఆర్. వి. నాగేంద్ర కుమార్, కె. నీలిమ, సబ్ కలెక్టర్ బాలకృష్ణారెడ్డి , చెస్ అసోసియేషన్ సెక్రటరీలు గోపీకృష్ణ, షఫీ, జ్యోత్స్న విద్యార్థులను అభినందించారు.

## ఇండ్ల స్థలాల సాధనకు ప్రత్యక్ష కార్యాచరణ

**ఖమ్మం మార్చి 11, ప్రభాతవార్త:**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) సోమవారం ఖమ్మంలో చేపట్టిన సభ్యత్వ నమోదు సభ విజయవంతం కావడం పై యూనియన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు మంగళవారం ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ప్రకటన విడుదల చేసింది. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని యూనియన్ రాష్ట్ర జిల్లా నేతలు భరోసా కల్పించారు. జర్నలిస్టుల పై తప్పుడు కేసులు బనాయించే ప్రయత్నిస్తుండటం సరికాదని, మండల స్థాయి నుంచి జిల్లా కేంద్రం వరకు జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని, త్వరలో దీనిపై ప్రత్యేక్ష కార్యాచరణ చేపడతామని ప్రకటించారు. అక్రిడిటేషన్ కార్డులు , హెల్త్ కార్డులు తక్షణం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## రెవిన్యూ కౌంటర్లతోపాటు ఎల్ఆర్ఎస్ ప్రత్యేక కౌంటర్లు

### కౌంటర్లను పరిశీలించిన కమిషనర్

**ఖమ్మం కార్పోరేషన్ మార్చి 11 ప్రభాతవార్త**
ఎల్ఆర్ఎస్ కోసం రెవెన్యూ కౌం టర్లతోపాటు ఎల్ ఆర్ఎస్ కౌంటర్లు కూడా ఏర్పాటు చేయడమైనది. ఫీజు వివరాలు తెలియ జేయడం కోసం ఏర్పాటు చేసిన కౌంటర్లలో ప్రత్యేకంగా ఒక వార్డ్ ఆఫీసర్ని కేటాయించారు. ఆంజనేయస్వామి టెంపుల్ బురాపురం, కమాన్ బజార్ షాది ఖానా గాంధీ పార్క్, మామిళ్లగూడెం అయ్యప్ప స్వామి టెంపుల్ శ్రీనివాస్ నగర్, స్తంభాన్ని నగర్ కొలిపాక ఫంక్షన్ హాల్, ఇందిరానగర్వెజ్జా నాన్ వెజ్ మార్కెట్ వీడియోస్ కాలనీ, గొల్లగూడెంఏర్పాటు చేసినటువంటి కౌంటర్లలో ఎవరెవరు ఉంటున్నారు అనేది పరిశీలించి కౌంటర్ దగ్గరికి వచ్చినటువంటి దరఖాస్తుదారుల సందేహాలను ఎలా నివృత్తి చేస్తున్నారు అని పరిశీలించారు.

## విలువలు కలిగిన పార్టీ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ

**ఖమ్మం మార్చి 11, ప్రభాతవార్త**
రాజకీయాలలో రాజకీయ విలువలు, నైతిక విలువలు, సంస్థ గత నిర్మాణం కలిగి ఉన్నది కేవలం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ మాత్రమేనని ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధికార ప్రతినిధి పి ప్రసాద్, తెలంగాణ అధికార ప్రతినిధి సాదినేని వెంకటేశ్వర్లు అన్నారు. ప్రతిఘటన పోరాట యోధుడు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర విభజన తరువాత తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసి అమరజీవి రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) తొమ్మిదవ వర్ధంతి సభ కార్యక్రమాలు మంగళవారం ఖమ్మంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆవునూరి మధు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ…సూక్ష్మస్థాయిలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కి చెందినవాడు రాయల ,అలాంటి విప్లవకారుడి వర్ధంతి సభ జరిపి హక్కు తమ పార్టీకే ఉందని,మరెవరికి లేదని దీనిపై అనవసర చర్చ చేయడం మాస్ లైన్ పార్టీకి తగదని హితవు చెప్పారు. అనంతరం సాధినేని వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వరావు, ఐఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్, గౌని ఐలయ్య, బండార ఐలయ్య, పి ఓ డబ్ల్యు ఝాన్సీ, మంగ అరుణోదయ నాగన్న, డేవిడ్ కుమార్ ,విప్లవ కుమార్ పాల్గొన్నారు.